
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 6 , నవంబర్ 2024 16 పేజీలు



## గైర్హాజరైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్



16లో.. జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు



2 లో..

# ఫలితాల మెరుగుకు ప్రత్యేక తరగతులు

- ప్రారంభమైన పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులు
- జనవరి నుండి రెండు పూటలా తరగతుల నిర్వహణ
- సిలబస్ పూర్తి పై దృష్టి సారించిన ఉపాధ్యాయులు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాను ముందువరుసలో నిలిపేందుకు కృషి

ప్రభాతవార్త, సూర్యాపేట:

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఫలితాల్లో జిల్లాను అగ్రభాగంలో నిలిపేలా కృషి చేస్తున్నారు. డిసెంబర్ నెల చివరి వరకు సిలబస్ పూర్తిగా నుంచి తిరిగి రివిజన్ చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నవంబర్ రెండవ తేదీ నుండి ప్రారంభించారు. ప్రస్తుతం సాయంత్రం పాఠశాల సమయం ముగియగానే గంటసేపు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. రోజుకు ఒక సబ్జెక్టు ప్రకారం షెడ్యూల్ తయారుచేసి అందుకు అనుగుణంగా తరగతులను నిర్వహిస్తూ మెరువైన ఫలితాలు సాధించే దిశగా కృషి చేస్తున్నారు.



# ఖజానాలో కాసులు నిల్

- కదలని ఎక్స్‌గ్రేషియా ఫైల్స్
- లబ్ధిదారులకు తప్పని నిరీక్షణలు

భువనగిరి, ప్రభాతవార్త :

ప్రమాదవశాత్తు తాటిపై నుంచి పడి చనిపోయిన మృతుల కుటుంబాలకు చెల్లించాల్సిన ఎక్స్‌గ్రేషియా డబ్బులు ఏడాది కాలంగా నిలిచిపోయాయి. ఖజానాలో కాసులు లేకపోవడంతో ప్రమాదవశాత్తు తాటిచెట్ల నుంచి జారి జరిపోయిన గీతకార్మికులతో పాటు తీవ్రగాయాలై శాశ్వతంగా దివ్యాంగులుగా మారిన అనేకమంది గీతకార్మికులకు గత 11 నెలలుగా నిధులు లేక లబ్ధిదారుల దరికి ప్రభుత్వం నుంచి అందాల్సిన ఎక్స్‌గ్రేషియా నిధులు అందడం లేదు. 2లో..

# మూణ్ణాళ్ల ముచ్చటకోసం ముప్పుతిప్పలు

- సర్వారం సొసైటీలో రసవత్తరంగా రాజకీయం
- అవిశ్వాసం వాయిదా
- పాలకవర్గం రద్దుకు పాట్లు
- రాజినామ చేసే ఆలోచనలో 8మంది డైరక్టర్లు




2 లో..

గరిడేపల్లి,ప్రభాతవార్త :

రాజకీయాల్లో పదవికోసం ఏన్ని పాట్లయినా పడాలి. అవకాశం ఉన్నచోట పదవిని దక్కించకునేందుకు రాజకీయ కుయుక్తులు అమలుచేయడం సహజం. అలాంటి రాజకీయ చదరంగం గరిడేపల్లి మండలం సర్వారం సహకారం సంఘంలో చోటుచేసుకుంది. మూణ్ణాళ్ల ముచ్చటకోసం ఇక్కడ రాజకీయం రసవత్తరంగా మారింది. సర్వారం సంఘం పాలకవర్గం కాలపరిమితి కేవలం మూడు నెలలు మాత్రమే ఉంది.వచ్చే ఏడాది పిబ్రవరి నెలలో సర్వారం సహకార సంఘం పాలకవర్గం పదవికాలం పూర్తవుతుంది. సర్వారం సంఘం ఎన్నికలు 2020 పిబ్రవరి నెలలో జరిగాయి. అప్పుడు జరిగిన ఎన్నికల్లో 13మంది డైరెక్టర్లకు 9మంది బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించగా, ముగ్గురు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలిచారు.




16లో..

## రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీకి మిల్లర్ల సహకారం అవసరం

రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ కార్యదర్శి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్.చౌహాన్

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త: మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో మిల్లింగ్ ఇండస్ట్రీ బలపడాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం తీసుకవచ్చిన కొత్త విధానం వల్ల ఇటు రైతులు, అటు ప్రజలు, మిల్లర్లు అందరు సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ వానకాలం సేకరించే ధాన్యం విషయంలో అనేక మార్పులు తీసుకొచ్చిందని సన్న ధాన్యానికి రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని మిల్లింగ్ చార్జీలను నాలుగింతలు పెంచడం జరిగిందని కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీతో సిఎంఆర్ కేటాయించడం జరుగుతుందని పెండింగ్‌లో ఉన్న మిల్లర్ల చార్జీలు, ట్రాన్స్‌పోర్ట్ చార్జీలను సాధ్యమైనంత త్వరగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు.

# ఫలితాల మెరుగుకు ప్రత్యేక తరగతులు

మొదటి పేజీ తరువాయి

జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రత్యేక తరగతులు నిర్వహించక తప్పలేదు. 202324 విద్యా సంవత్సరంలో సూర్యాపేట జిల్లా పరిధిలో 11,910 మంది విద్యార్థులకు గాను 11,542 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. నల్లగొండ జిల్లాలో 19,263 మంది విద్యార్థులకు గాను 18,573 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 9,108 మంది విద్యార్థులకు గాను 8,237 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 202324 విద్యా సంవత్సరంలో నల్లగొండ జిల్లా పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 9వ స్థానాన్ని సాధించింది. సూర్యాపేట జిల్లా ఆరవ స్థానం పొందింది. యాదాద్రి భువనగిరి జిల్లా 25వ స్థానంలో నిలిచింది. ఈ విద్యా సంవత్సరం అధిక శాతం ఫలితాలను సాధించి ముందు వరుసలో రాష్ట్రస్థాయిలో నిలవాలని విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. పాఠశాల ల పరిస్థితులకు అనుగుణంగా కాల పట్టిక తయారుచేసి నవంబర్ 2 నుండి డిసెంబర్ 31 వరకు ఒక పూట ప్రత్యేక తరగతులు నిర్వహించేలా నిర్ణయించారు.. రెగ్యులర్ తరగతులు బోధించకుండా పునఃచరణ మూల్యాంకణాలపై దృష్టి పెడుతున్నారు. జనవరి ఒకటో తేదీ నుండి ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు తిరిగి సాయంత్రం 4:30 నుంచి 5:30 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు. ప్రత్యేక తరగతులకు ప్రత్యేక రిజిస్టర్లను ఏర్పాటు చేశారు. విద్యార్థులంతా ప్రత్యేక తరగతులకు హాజరయ్యేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. చదువులో వెనుకబడిన వారిని గుర్తించి చదువులో రాణించేలా మంచి మార్కులు సాధించేలా ప్రత్యేక తరగతుల్లో దృష్టి సారించనున్నారు. విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా లఘు పరీక్షలు నిర్వహిస్తారు. చదువులో వెనుకబడిన విద్యార్థులు ముందు వరుసలో నిలిచేలా కృషి చేస్తారు. ప్రత్యేక తరగతులకు విద్యార్థులు హాజరు కాకపోతే తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి తరగతులకు హాజరయ్యేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించినప్పుడే విద్యార్థులు చేరేందుకు ముందుకు వస్తారు. ప్రస్తుతము పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరింది. ముఖ్యంగా ఉన్నత పాఠశాలల్లో అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు ఉన్నారు. పదోన్నతుల ద్వారా పలువురు ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లుగా నియమించబడ్డారు. డీఎస్సీ ద్వారా కూడా స్కూల్ అసిస్టెంట్లు పాఠశాలల్లో జాయిన్ అయ్యా రు. దీంతో ఉపాధ్యాయుల కొరత తీరింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడంతో ఆంగ్ల భాష పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యా యులు కృషి చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేసేందుకు ఇప్పటినుంచి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది.

# గైర్హాజరైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

## పునరావృత్తం అయితే చర్యలు తప్పవని హెచ్చరిక

## ఉరుకులు, పరుగులు తీసిన అధికారులు

భువనగిరి, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికైన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాల్సిన అధికారులు గైర్హాజరు అయిన వారిపై జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కీలక శాఖ అధికారులే దుమ్మా కొట్టడంతో జిల్లా కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంకు వస్తుంటే కనీసం మండలస్థాయిలో విధులు నిర్వహించే ప్రత్యేక అధికారులు సైతం గైర్హాజరు అవ్వడం పట్ల కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో సుమారుగా 50 శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉండగా కీలకమైన పలు శాఖల అధికారులు గైర్హాజరు అయిన పరిస్థితులపై ఆరా తీసి ఏ శాఖ అధికారి గైర్హాజరు అయ్యారో ఆరా తీసే పనిలో కలెక్టర్ నిమగ్నమయ్యారు. దీంతో కొంతమంది అధికారులు కలెక్టర్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, గైర్హాజరు అయిన కొంతమంది అధికారులకు సమాచారం ఇవ్వడంతో కలెక్టరేట్ ఆవరణలో ఉన్న అధికారులు హుటాహుటిన ప్రజా వాణి సమావేశ మందిరంలో ప్రత్యక్షమయ్యారు.

ఏ శాఖ అధికారి ఎందుకు గైర్హాజరు అయ్యారో శాఖల వారీగా ప్రశ్నించగా కింది స్థాయి సిబ్బంది టూర్‌లో ఉన్నారని సమాధానం చెప్పే ప్రయత్నం చేయగా ... కలెక్టర్ మరింత ఆగ్రహానికి గురయ్యారు. వచ్చే ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులే ప్రజావాణిలో హాజరు కావాలని, కింది స్థాయి సిబ్బందిని పంపించి చేతులు దులుపుకుంటే బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తప్పవంటూ కలెక్టర్ హెచ్చరించారు. ప్రజల నుంచి వచ్చే ఆర్జీలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఉద్దేశ్యపూర్వకంగా నిర్లక్ష్య సమాధానం చెపుతూ దాటవేసే దోరణి అవలంభిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కలెక్టర్ హెచ్చరికలు జారీ చేయడంతో ప్రజావాణికి కింది స్థాయి సిబ్బందిని పంపించి కుంటు సాకులు చెప్పే అధికారుల భయాందోళన మొదలైంది.

జిల్లా కలెక్టర్ ఆదేశాలను ఉపేక్షిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని భావించిన అధికారులు స్పష్టమైన నివేదికలతో వచ్చే సమావేశంలో హాజరయ్యేందుకు సోమవారం సాయంత్రమే వివిధ శాఖల అధికారులు తమ శాఖ పరిధిలోకి వచ్చిన ఆర్జీలను పరిష్కరించే దిశగా అడుగులు వేయడం గమనార్హం. కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనని 8 శాఖల అధికారులకు తాకీదులు ఇచ్చేందుకు కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం.

# మూణ్ణాళ్ల ముచ్చటకోసం ముప్పుతిప్పలు

మొదటి పేజీ తరువాయి

ఒకరు సిపిఎం మద్దతుతో విజయం సాధించారు,దీంతో బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్న వ్యక్తి వీరంరెడ్డి శంభిరెడ్డి ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. నాలుగు సంవత్సరాలు సజావుగా సాగింది.గత ఏడాది ఒకసారి ఛైర్మన్‌పై అవిశ్వాసం పెట్టగా కోరం పూర్తికాక అవిశ్వాసం వీగిపోయింది. ఇటీవల రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడంతో సమీకరణాలు మారిపోయాయి. డైరెక్టర్లు కొంతమంది అధికార పార్టీ కాంగ్రెస్‌కు పరోక్షంగా మద్దతు అందించడంతో ఛైర్మన్‌పై మళ్లీ అవిశ్వాసం తీర్మానం పెట్టారు. అధికారులు మంగళవారం 5వతేదిన సమావేశం ఏర్పాటు చేశారు. ఇరువర్గాలు డైరెక్టర్లను క్యాంపులో ఉంచారు. సమావేశం కొద్దిసేపట్లో ప్రారంభించే సమయంలో అధికారులు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. సంబంధిత వాయిదా నోటీసును సంఘం కార్యాలయం నోటీస్ బోర్డులో పెట్టారు. దీంతో సమావేశం బుధవారం ఉంటుందని తెలిపారు. దీంతో అవిశ్వాసంపై ఏం జరుగుతుందోనని వేచి చూస్తున్న సభ్యులకు వాయిదా నోటీస్ అడ్డుపడింది. దీంతో పరిస్థితి రసవత్తరంగా మారింది. ప్రస్తుతం ఛైర్మన్ తన అనుకూలమైన సభ్యులతో క్యాంపులో ఉండగా మరో వర్గానికి చెందిన సభ్యులు కూడా క్యాంపులోనే ఉన్నట్లు తెలిసింది. బుధవారం అయినా సమావేశం జరుగుతుందా....లేదా అనేదానిపై ఉత్కంఠ నెలకొంది.

రాజీనామ చేసే యోచనలో డైరెక్టర్లు : ప్రస్తుత పాలకవర్గంపై ఏర్పాటు చేసిన అవిశ్వాసం నెగ్గకపోతే కనీసం పాలకవర్గాన్ని రద్దు చేసేందుకు ప్రత్యర్థి వర్గం పథకం రచిస్తున్నట్లు సమాచారం. అవిశ్వాసం నెగ్గేందుకు 9మంది డైరెక్టర్లు అవసరం ఉంటుంది. ఛైర్మన్ వర్గానికి 5గురు మద్దతు ఉండగా, మరో వర్గానికి 8మంది మద్దతు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో కేవలం ఒక డైరెక్టర్ మద్దతుపై రాజకీయ ఆట రసవత్తరంగా మారింది. దీంతో ఆ ఒక్క డైరెక్టర్ కోసం ఇరు వర్గాలు మల్లగుల్లాలు పడుతున్నాయి. అవిశ్వాసం పెట్టిన వర్గానికి అధికారులు వాయిదా నోటీసులు జారీ చేయటం మరో అవకాశం లభించినట్లయ్యింది. దీంతో అవిశ్వాసం పెట్టిన వర్గం ఆ ఒక్కరి మద్దతుకోసం పాట్లు పడుతున్నట్లు సమాచారం. ఒకవేళ ఆ ఒక్క డైరెక్టర్ మద్దతు లభించట్లయితే సమావేశం జరిగితే అవిశ్వాసం వీగిపోతుంది. అప్పుడు పాత పాలకవర్గమే కొనసాగే అవకాశం ఉంటుంది. దీంతో పూర్తి కోరం మద్దతు లభించకపోతే కనీసం పాలకవర్గం రద్దువేసేవిధంగా ఏం చేయాలనే విషయంపై తర్జనభర్జన పడుతున్నట్లు తెలిసింది. తమ పట్టు సాధించటం కోసం కనీసం పాలక వర్గాన్ని రద్దు చేసే విధంగా ప్రత్యర్థి వర్గం వ్యూహ రచనలు చేస్తున్నట్లు సమాచారం. దీనిలో భాగంగా అవసరమైతే 8మంది డైరెక్టర్లతో రాజీనామా చేయించితే పాలకవర్గం రద్దు అయ్యే అవకాశం ఉండటంతో రాజీనామాలు చేసేందుకు సిద్ధపడుతున్నట్లు తెలిసింది. ఏది ఏమయితేనేమి సర్వారం సహకార సంఘంలో జరుగుతున్న రాజకీయ డ్రామా రాజీలేకుండా సాగుతుండటంతో అవిశ్వాసంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండలాధ్యక్షులుగా జి.రాములు



మద్దిరాల, నవంబర్ 5 ప్రభాతవార్త: డీటీఎఫ్ మండల నూతన అధ్యక్షునిగా గుట్టకాడి తండా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న జి.రాములు డీటీఎఫ్ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కౌని ్సలర్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా బి.వెంకటేశ్వర్లు, విజయ్, పి.సురేష్, జి.శివప్రసాద, ఏ.జ్వాల, ఉపాధ్యాక్షులుగా బి.శిల్ప, ఎండీ అలీమ్, ఎస్.నగేష్, జిల్లా కౌన్సిలర్లుగా ఆర్.లింగయ్య, కె.మధు, బి.శ్రీనివాస్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఉమేష్, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎ.సురేష్, కె.శిరీషలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికలు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేపాక లింగయ్య, కే.మదు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ పట్టాను నిలిపివేసి అక్రమంగా పట్టా చేసిన రెవిన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మద్దిరాల, నవంబర్ 5 ప్రభాతవార్త: అక్రమ పట్టాను నిలిపివేయాలని అక్రమంగా పట్టా చేసిన రెవిన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరుశరాములు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గోరంట్ల, పోలుమల్ల గ్రామశివారులో ఉండబడిన 423సర్వే నెంబర్లు గల మూడు ఎకరాల 20 గుంటల భూమిని కొంతమంది అధికారులు అండదండలతో ప్రభుత్వ భూమిని పట్టా చేసుకున్నారు. ఆ ప్రభుత్వ భూమిలో డంపింగ్ యార్డు ఉంది. గతంలో దళితులు మేకలను, గేదెలను, ఎడ్లను మేపుకునే వారు. దళితులకే అవకాశం ఉండేది దానిలో దళితుల ఇండ్ల కోసం గతంలో గుడిసెలు వేశామని 200 దళిత కుటుంబాలు ఆందోళన చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ అమీన్ సింగ్‌ను వివరణ కోరంగా 423 సర్వే నెంబర్లు గల భూమిపై అధికారులకు నివేదిక పంపి పట్టా విరుద్దంగా ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.





# ఖజానాలో కాసులు నిల్

మొదటి పేజీ తరువాయి

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ సంవత్సరం సుమారుగా 107 మంది గీత కార్మికులు తాటిచెట్లపై నుంచి జారి పడ్డారు. ఇందులో 15 మంది గీత కార్మికుల నిండు ప్రాణాలు ఈ ప్రమాదంలో కోల్పోయారు. ఇందులో భువనగిరి ఎక్సైజ్‌శాఖలో ముగ్గురు, రామన్నపేట పరిధిలో నలుగురు, ఆలేరు ఎక్సైజ్ స్టేషన్‌లో ఒకరు, మోత్కూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఏడుగురు గీత కార్మికులు తాటి చెట్టుపై నుంచి పడి చనిపోయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా ... మరో 59 మంది తీవ్రగాయాలై శాశ్వతంగా దివ్యాంగులుగా మారారు. చనిపోయిన, శాశ్వతంగా అంగవైకల్యానికి గురైన ఒక్కొక్క గీతకార్మికుడికి రూ.5లక్షల చొప్పున ప్రభుత్వం నుంచి ఎక్స్‌గ్రేషియా అందాల్సి ఉంది. జిల్లాలో సుమారుగా 72 బాధిత కుటుంబాలకు గాను రూ.2,40లక్షల నిధులు ఎక్స్‌గ్రేషియా కింద గీత కార్మికుల కుటుంబాలకు చెల్లింపులు జరగాల్సి ఉంది.

బాధితుల కుటుంబాలకు నిధులు మంజూరు అయినట్లు ప్రొసీడింగ్ ఉత్తర్వులు జారీ అయినప్పటికి ఖజానాలో కాసులు లేకపోవడంతో గత 11 నెలలుగా ఎక్స్‌గ్రేషియా నిధుల చెల్లింపులు నిలిచిపోవడంతో బాధిత కుటుంబాలు నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన దుస్థితి దాపురించింది. ఇప్పటికైనా విధి వక్రీకరించి ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి ఇంటి యజమాని చనిపోవడంతో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డ సంఘటనలు సైతం లేకపోలేదు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏడాది కాలంగా నిధుల లేమితో నిలిచిపోయిన ఎక్స్‌గ్రేషియా నిధులను బాధిత కుటుంబాలకు అందించి ఏ మేరకు హక్కున చేర్చుకుంటారో వేచి చూడాల్సిందే.

# చౌటుప్పల్ మున్సిపల్ సిపిఎం కార్యదర్శిగా గోశిక కరుణాకర్



*చౌటుప్పల్, నవంబర్ 5 ప్రభాతవార్త*

భారత కమ్యూనిటిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ రెండో మహాసభ స్థానిక పిబి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు, సిపిఎం సీనియర్ నాయకులు గోశిక కరుణాకర్ పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా ఎండి.పాషా, బండారు నర్సింహా, దండ అరుణ్‌కుమార్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, ఆకుల ధర్మయ్య, అవ్వారి రామేశ్వరీ, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీనివాస్‌గౌడ్; ఎండి.ఖయ్యూం, పర్నె ధర్మారెడ్డి, చింతకింది శారద, తోర్పునూరి మల్లేశం, ఎండి.రేష్మాలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గోశిక కారుణాకర్ మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్లు అందించేంత వరకు ఉద్యమాలను ఉద్భృతం చేస్తామన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. చౌటుప్పల్ చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నారు. చౌటుప్పల్ నుంచి తాళ్లసింగారం వెళ్లే లింకు రోడ్డును వెంటనే బిటి రోడ్డుగా మార్చాలన్నారు. స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి మరింత ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు.

# చౌటుప్పల్-తాళ్లసింగారం లింకు రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలని ధర్నా

*చౌటుప్పల్, నవంబర్ 5 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని మార్కండేయ దేవాలయం నుంచి వలిగొండ రోడ్డు వరకు అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్డును వెంటనే బిటి రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేసూత మంగళవారం టిడిపి, బిజెపిల సంయుక్త ఆధ్వర్యంలో రోడ్డులో బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మట్టి రోడ్డుగా ఉన్న ఈ రోడ్డును గత ఎన్నికల ముందు బిటి రోడ్డుగా మార్చడం కోసం కంకర సైతం వేశారన్నారు. కానీ నేటి వరకు ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో ప్రమాదకరంగా మారిందని, ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని బిటి రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజవకర్గ ఇంచార్జీ బడుగు లక్ష్మయ్య, మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయయ , వర్కాల వెంకటేశం, నల్ల పర్వతాలు, చిలువేరు రాజు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, ముత్యాల భూపాల్‌రెడ్డి, వనం ధనుంజయ్య, గోశిక పురుషోత్తం, నరహరి, గోవిందచారి, యాట వెంకటేశం, తడక కోటేశ్వర్, పాండు, నర్సింహా, కృష్ణ, కృష్ణతేజ, గణేష్, ఉపేందర్‌చారి, సంజయ్ తదితరులున్నారు.

# కుల గణనకు ప్రతి ఒక్కరు సహకరించాలి : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, నవంబర్ 5 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాకంగా చేయబోయే కుల గణను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్ అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో కుల గణనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ స్థానిక సంస్థల బిసి రిజర్వేషన్లకు న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అందరి ఏకాభిప్రాయం మేరకు చర్యలు చేపట్టాలన్నారు. వార్డుల వారిగా సంబంధిత అధికారులతో ఇంచార్జీలతో కలిసి పనిచేయాలన్నారు. కుల గణనపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, పందుల రాజేష్, బొంగు జంగయ్య, ఎండి.హన్నుబాయి, చింతల వెంకట్‌రెడ్డి, ఎండి.రఫీ, రావుల స్వామి, పిల్లలమర్రి శ్రీనివాస్, కేతరాజు అచ్చయ్య, ఆవుల ఏసు, ఎండి.రఫీ, కళ్లెం దయాకర్‌రెడ్డి, బండమీది వెంకటేశం, నరసింహా తదితరులున్నారు.

# గోలి పింగల్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



*: బీబీనగర్ ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు గోలి పింగల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి లు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్ నాయకులు చంద్రయ్య, కొలిచెల్మె మల్లేష్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి

*నిడమనూరు, నవంబరు 05, ప్రభాతవార్త:*



రైతులు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మంగళవారం నిడమనూరు మండల కేంద్రంలోని ఊటూ ౭రు, మారుపాక గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింగ్ కృష్ణయ్య, నందికొండ మట్టారెడ్డి, యాకుబ్‌అలీ, ఏఈవో మహేష్, ఎంపీటీసీ శేఖర్, చంద్రయ్య, మేరెడ్డి వెంకటరమణ, శేఖర్‌రెడ్డి, విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి నలుగురికి గాయాలు

*మునగాల ప్రభాతవార్త*





మండల పరిధిలోని మాధవరం గ్రామ శివారు 65వ నెంబర్ జాతీయ రహదారిపై టీవీఎస్ బైక్ను కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరి మృతి చెందగా నలుగురుకి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాధవరం గ్రామానికి చెందిన నల్లగొండ పిచ్చమ్మ ఆమె కుమారుడు నవీన్ ఇరువురు కలిసి తమ బైక్ టీవీఎస్ పై పొలం వద్దకు వెళుతుండగా హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న కారు టీఎస్ 08జేపీ 6235 అతివేగంతో బైకును వెనుక నుండి ఢీ కొట్టి ఇదే క్రమంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఎల్లావుల వెంకన్న ఎల్లావుల మధు మన్యం లింగయ్య లను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల గురైన క్షతగాత్రులను సూర్యాపేట ఏరియా హాస్పిటల్ తరలిస్తుండగా మార్గ మధ్యలో నల్గొండ పిచ్చమ్మ 48 మృతి చెందింది. మృతురాలి భర్త నల్గొండ వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

*నాగారం 05 ప్రభాతవార్త*



విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందిన సంఘటన నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆకుల నాగయ్య రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలం వద్ద పశువులు మేపుతుండగా ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ తీగలు తగిలి కాడి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు 90,000 ఉంటుందని అంచనా. వ్యవసాయ అరక ఎద్దు మృతి చెందడంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభత్వం ఆర్థికసాయం అందించి రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మనస్థాపంతో యువకుని ఆత్మహత్య

*కోదాడ, నవంబర్5, ప్రభాతవార్త*



తమ చెల్లిని ప్రేమ పేరుతో నివేదిస్తున్నాడంటూ ఒక యువకులపై కొద్ది మంది యువకులు దాడి చేసిన నేపథ్యంలో సదరు యువకుడు మనస్థాపనతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కూచిపూడి తండాలో మంగళవారం చోటుచేసుకుంది రూరల్ ఎస్సై అనిల్ కుమార్ తెలిపిన ప్రకారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ 24 కోదాడ పట్టణంలో పూల దుకాణంలో పనిచేస్తున్నట్లు తెలిపారు సోమవారం రాత్రి పట్టణానికి చెందిన పవన్ నందు సిద్దు నవీన్ తండాకు చెందిన సాయి పూల దుకాణ వద్దకు వచ్చి పవన్ చెల్లెల్ని ప్రేమ పేరుతో వేధిస్తున్నావని తనతో మాట్లాడాలంటూ తీసుకువెళ్లి హుజూర్నగర్ రోడ్ లోని ఫ్లైఓవర్ వద్ద శ్రీనివాస్ పై దాడి చేసినట్లు తెలిపారు ఇంటికి వెళ్లిన శ్రీనివాస్ తనపై వచ్చిన అపనిందతో మనస్థాపం చెంది ఇంటిలో ఉన్న పురుగుల మందు సేవించి సేవించినట్లు తెలిపారు కుటుంబ సభ్యులు గమనించి కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఆయన తెలిపారు మృతుని తల్లి తేజావత్ లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

నడిగూడెం, నవంబర్ 5, ప్రభాతవార్త.

నడిగూడెం: ఐకెపి కేంద్రాలు ప్రారంభమై 20 రోజులు అవుతున్న నేటికీ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారంనడిగూడెం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవన్ లో నిర్వహించిన జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఐకెపి కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభమై 20 రోజులు అవుతున్న ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని కాంటావేసివెంటనే లిఫ్ట్ చేయడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. కోసిన వరి ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలకు తీసుకువచ్చి రోజులు కదుస్తున్న ప్రభుత్వంమిల్లులు కేటాయింపు చేయక పోవడంతో ధాన్యం కాంటాలు కావడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి మద్దతు ధరకుకొనుగోలు చేయాలని కోరారు. ఐకెపి కేంద్రాలలో బస్తాల కొరత లేకుండా చూడాలన్నారు. అకాల వర్షాల నుండి రైతులు పండించిన పంట ఐకెపి కేంద్రాలలో కొట్టుకుపోకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఎలాంటి షరతులు లేకుండా ఐకెపి కేంద్రాలకు వచ్చిన అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని



కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టి పెళ్లి సైదులు,కోట గోపి,డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వై. వీరాంజనేయులు,లతీఫ్ బాబు, షేక్ సైదా హుస్సేన్, షేక్ మస్తాన్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయాలి



సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు

**కోదాడ, నవంబర్ 5,ప్రభాతవార్త** కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ స్కీం లను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని వర్తక సంఘం భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ కోదాడ పట్టణ 12వ మహాసభకు సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, కుక్క డపునళిని అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు ఆరోపించారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైంది 60 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని,గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తుంది ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకురాలు కుక్కడపు నళిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదాడ పట్టణంలో మూడు సంవత్సరాల కాలంలోసిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాల నివేదికనుసిపిఎం పార్టీ కోదాడ పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు ప్రవేశపెట్టారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్దదేవ్ భట్టాచార్య, పెన్నా అనంతరామ శర్మ, సాయిబాబా, ఉప్పల కాంతారెడ్డి లకు ఈ మహాసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టి పెళ్లి సైదులు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, జిల్లా పల్లి నరసింహారావు, సిపిఎం పట్టణ కార్యదర్శిమిట్ట గడుపుల ముత్యాలు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్పాల్గొన్నారు.

# కుల గణన విధానంపై శిక్షణ

చిలుకూరు, నవంబర్ 5 (ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకుపాల్గొననున్న ఎన్యుమరేటర్లకు మరియు సూపర్వైజర్లకు మండలకేంద్రంలో రైతు వేదిక యందు మంగళవారం మండల స్థాయిశిక్షణ కార్యక్రమాన్ని స్టేట్ మానకటర్ ట్రెయినర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ధృవకుమార్ మాట్లాడుతూ నేటినుండి 18 వతేది వరకు జరుగు సమగ్ర కుటుంబ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని క్షేత్రస్థాయిలో సమస్యలు ఉంటే తమ దృష్టికితీసుకరావాలని వాటి పరిష్కారం ఉన్నత అధికారుల ఆదేశాల మెరకు పరిష్కారం చూపనున్నట్లు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపివో జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నాగుల చవితి వేడుకలు



కోదాడ, నవంబర్5,ప్రభాతవార్త మున్సిపల్ పరిధిలోని తమ్మర లో నాగుల చవితి వేడుకలను మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శివలింగానికి అభిషేకం తో పాటు నాగేంద్రుని పుట్ట వద్ద పాలు, కోడిగుడ్లు, పూలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం సుబ్రమణ్య స్వామి కళ్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు.భారీగా తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నాగేంద్రుడికి ముస్లిం మహిళలు సైతం పాలు పోసి పూజలు నిర్వహించారు. కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్ ఆలయంలో పుట్ట వద్ద పాలు పోసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు తదితరులు ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# ఘనంగా నాగుల చవితి వేడుకలు

మునగాల ప్రభాతవార్త



నాగుల చవితి వేడుకలను పురస్కరించుకొని మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని నాగులమ్మ గుడి వద్ద మండల పరిధిలోని విజయరాఘవపురంలో తాడ్వాయి గణపవరం ఆకుపాముల నేలమర్రి నారాయణగూడ కృష్ణానగర్ తదితర గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలకు మహిళలు వేకువజాము నుండి బయలుదేరి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మునగాల నాగులమ్మ గుడి వద్ద దేవినేని త్రిలోక్ చౌదరి తల్లి శ్రీలత ఆధ్వర్యంలో 2000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీతారాం యాదగిరి అంజి నాగుల్ జానీ రఘు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సాయి మందిరం వార్షికోత్సవ వేడుకలు

నడిగూడెం, నవంబర్5, ప్రభాతవార్త



నడిగూడెంలోని శిరిడి సాయిబాబా మందిరం 23 వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు బాబా వారికి పంచామృతాలతో ఫలరసాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బాబా వారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు కోదాడకు చెందిన జానకి రామయ్య గురూజీ భక్తులకు సాయి సత్సంగం ఆధ్యాత్మిక సందేశం ఇచ్చారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన దాతలను సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ఎంపీ రమణారావు ,మహేష్ ,గజ్జి అప్పారావు, దివ్వెల శ్రీనివాసరావు ఉపేందర్ దయాకర్ చిల్లంచర్ల సత్యనారాయణ ,కిరణ్ కుమార్ వందనపు సూర్యప్రకాశరావు ,విజయ ఉషారాణి, ఉష, మందిర పూజారి రాజశేఖర్ శర్మ, శ్రీనివాస్, బాలాజీ నాయక్, కిషోర్ పాల్గొన్నారు.

# నాగుల చవితి వేడుకలు

నడిగూడెం, నవంబర్ 5, ప్రభాత వార్త.

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో మంగళవారం నాగుల చవితి వేడుకలు ఘనంగా భక్తి శ్రద్ధలతోనిర్వహించారు. మహిళలు వేకువజామున తలంటు స్నానాలను ఆచరించి నాగేంద్ర స్వామి పుట్టల వద్ద పాలు పోశారు. పండ్లు పాలు నైవేద్యంగా సమర్పించారు. నడిగూడెం, సిరిపురం, వల్లపురం, రామాపురం రత్నవరం తెల్లబెల్లి, శ్రీరంగాపురం తదితర గ్రామాల్లో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం కావడంతో నాగేంద్ర స్వామికి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అభిషేకాల్లో పాల్గొని నాగేంద్ర స్వామి కృపకు పాత్రులు అయ్యారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగి సాయి.

## శ్రీఅభయంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

చిలుకూరు, నవంబర్ 5 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని కాలువ ఒడ్డున ఉన్న శ్రీ అభయాంజనేయ దేవాలయం వద్ద ప్రతి మంగళవారం నిత్యన్నాదానం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్త చిలుకూరు గ్రామానికి చేందిన సంక్రాంతి శ్రీను దంపతులు మరియు కుటంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాంవమి వారి తీర్థపసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు పాల్గొన్నారు.

## దళిత పక్షపాతి వంగవీట

. కోదాడ, ప్రభాతవార్త :



వ్యక్తిగత ప్రయోజనాలు, స్వార్ధ రాజకీయాల కోసం మాదిగ జాతిని అడ్డుపెట్టుకొని, తమ నిస్వార్థ నాయకుడు జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ను విమర్శిస్తే సహించేది లేదని కోమర బండ మత్స్యశాఖ చైర్మన్ దేవపంగు వెంకటి హెచ్చరించారు. మంగళవారం స్థానిక రంగా థియేటర్ చౌరస్తా నందు సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కొందరు తమ స్వార్ధ రాజకీయాల కోసం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం మాదిగ జాతిని అడ్డుపెట్టుకొని సోమవారం తమ నాయకుడి దిష్టిబొమ్మ దహనం చేసి అవమానించడాన్ని ఖండించారు. గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో నిస్వార్ధ సేవ చేస్తూ, తమ మాదిగ జాతికి వెన్నంటే ఉండి స్థానిక సంస్థల్లో తమకు రాజ్యాధికారం దక్కడం కోసం అహర్నిశలు కష్టపడి రాజ్యాధికారాన్ని దక్కించిన, తమ మాదిగ జాతిని రాజ్యాధికారంలో కూర్చోబెట్టిన వ్యక్తిని అవమానపరచడం అమానుషం అన్నారు. తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం తమ నాయకుడిని అవమానపరచడం తమ జాతినే అవమానపరిచినట్లుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇకమీదట తమ జాతిని కానీ తమ నాయకుడిని కానీ అవమానించే విధంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా వారిపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ మాజీ అధ్యక్షులు దేవపంగు చిన్న శంబయ్య, మాజీ వార్డు నెంబర్లు కొలికపంగు వెంకటేశ్వర్లు, దేవపంగు శ్రీను,దేవపంగు ధనమూర్తి,బాలకృష్ణ, దేవపంగు సత్యనారాయణ, రాంపంగు శ్రీను,కొలికపంగు కాంతయ్య, నెమ్మది నాగరాజు, చింత సుధాకర్, దాసరి నాగరాజు, గుంజలూరి రామారావు, తమలపాకుల సిద్దు, చింత అన్వేష్, మనోహర్, ప్రేమ్ కుమార్, పలువురు దళిత నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## మంచినీటి కోసం గ్రామస్తుల నిరసన:

బీబీనగర్ నవంబర్ 5 ప్రభాతవార్త:



బీబీనగర్ పట్టణంలోని శివాలయం వెనుక కాలనీలలో పది రోజులగా మంచినీళ్లు రావట్లేదని, ఎన్నిసార్లు గ్రామపంచాయతీలో విన్నవించుకున్న స్పందించడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తూ బీబీనగర్ గ్రామపంచాయతీ వద్ద కాలనీవాసులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి మంచినీరు వచ్చే విధంగా పని చేయాలని కోరారు. శివాలయం ముందు వాటర్ మ్యాన్ హోల్ మూత లేక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

## రేపు ఉదయం ఐకేపీ సెంటర్‌ను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

పెద్దవూర, నవంబర్ 5 ప్రభాతవార్త:

రేపు ఉదయం ఐకేపీ సెంటర్‌ను మండలంలోని పీఏసీఎస్ ఆద్వర్యంలో 10గంటలకు ఐకేపీ సెంటర్‌ను ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ప్రారంభించినున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున కా ంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే: నేనావత్ బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి,(దేవరకొండ)నవంబర్05ప్రభాతవార్త:



దేవరకొండ మండలంలోని బుడ్డతండా గ్రామాని ్కి చెందిన నేనావత్ నార్య నాయక్ మృతి చాలా బాదాకరమని దేవర కొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు, మంగళ వారం నాడు మండలం లోని బుడ్డతండా గ్రామంలోని నేనావత్ నార్య నాయక్ ప్రమాదావశాత్తు వాగులో పడి మృతి చెందిన సంఘటన తెలుసుకొన్ని వారి భౌతిక పార్థిదేహన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగఢ సానుభుతి తెలిపారు,ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ్మా,మాజీ జడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్‌గౌడ్,మాజీ ఎంపీపీ జానియాదవ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ శిరందాస్ కృష్ణయ్య,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రా ంసింగ్ నాయక్,కిన్నెర హరికృష్ణ, దీప్లానాయక్, ఆంజనేయులు, చిన్ననాయక్, సాక్య,బాలు, టిక్య, మహేందర్‌నాయక్, శ్యాంశీర్‌అలీ, సీత్యానాయక్, శ్రీనునాయక్,అశోక్‌గౌడ్,యువజన విభాగ నాయకులు సాయి రాథోడ్,బాబు,రామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల సాధనకై నిరంతరం పోరాడేది టీఎస్‌యుటిఎప్



పెద్దఅడిశర్లపల్లి,నవంబర్05ప్రభాతవార్త:

ఉపాద్యాయుల సమస్యల సాధనకై నిరంతరం పోరాటం చేస్తుందని టిఎస్ యుటిఎప్ మండల అద్యక్షులు,ప్రదాన కార్యదర్శి జీవన్‌కుమార్, బి.జైపాల్ అన్నారు,మంగళవారం నాడు టీఎస్‌యుటిఎప్ సంఘం నాయకుల అద్వర్యంలో డీఎస్సీ-2024లో భాగంగా మండలంలో నూతనంగా విధుల్లో చేరిన ఉపాద్యాయులకు ఎంప్లాయి ఐడి కార్డులను పిఏపల్లి మండల విద్యాధికారి ఎ,వెంకటయ్య చేతుల మీదగా అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బి,జైపాల్,పి.వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి ఆడావత్ చిన్న వెంకన్న తదితరలు పాల్గొన్నారు,

## పరమశివునికి ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త



కార్తీక మాసం నాగుల చవితి సందర్భంగా మంగళవారం నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవా లయంలో పరమశివునికి, సుబ్ర హ్మణ్య స్వామికి, ఆంజనేయ స్వామికి పంచామృతా భిషేకములు, సింధూర పూజ, వడమాల, తమలపాకులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు నిడిగొండం భగవాన్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తెల్లవారుఝామున కార్తీక దీపారాధన, పూజాది అభిషేక కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామస్మరణ, భజనలతో స్వామి వార్లను కొలుచుకున్నారు.కార్యక్రమాలలో ఆలయం చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, నిడిగొండ కళ్యాణి, ధర్మకర్తలు జెరిపోతుల పద్మ, వేముల మాధవి, పసునూరి దయాకర్, సోమ మాధవి, కర్నాటి రమాదేవి, తెల్సూరి సత్తెమ్మ, గరదాసు వెంకటేశ్వర్లు, మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి గ్రామ భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజాకార్యక్రమాలలో పాల్గొన్నారు.

## నర్సింహా ఆశయసాధనకు కృషి చేయాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్



**చిట్యాల రూరల్, నవంబర్ 05, ప్రభాతవార్త :** నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి కడవరకు కమ్యూనిస్టుగా జీవించిన కామ్రేడ్ గోపగోని నర్సింహా ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు, మాజీ సింగిల్విండో డైరెక్టర్, మాజీ వార్డు సభ్యుడు కామ్రేడ్ గోపగోని (డిక్కీ) నర్సింహా స్మారక స్తూపాన్ని సోమవారం రాత్రి ఆయన ఆపార్టీ నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన కమ్యూనిస్టులు మాత్రమే నిరంతరం సామాజిక స్పృహతో ప్రజల హక్కుల సాధన కోసం పోరాడుతారని గుర్తు చేశారు. సీపీఐ కార్యకర్త, సింగిల్విండో డైరెక్టర్, వార్డు సభ్యుడిగా ఆయన సేవలను గుర్తు చేశారు. నర్సింహా మరణం పార్టీకి, ప్రజా ఉద్యమానికి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొడిగె సైదులు, గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, నాయకులు జిల్లా లక్ష్మయ్య, గోపగోని కిరణ్, అశోక్, బొడిగె సతీష్, గోపగోని శేఖర్, ఏర్పుల రాములు, రత్నం లింగస్వామి, సగ్గాలా అశోక్, రెడపాక రవి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు, సిబ్బంది గైర్హాజరు పట్ల డిఎంఅండ్ హెచ్‌వో ఆగ్రహం

ప్రభాతవార్త,బచ్చన్నపేట, నవంబర్ 05:

మండల కేంద్రంలోని సీహెచ్సీని మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులకు వైద్య సేవలు ఎలా అందిస్తున్నారన్న విషయాన్ని స్వయంగా ఆయనే రోగులను ఆడిగి తెలుసుకున్నారు. ఇంత పెద్దాసుప్రతిలో వైద్యులు రాత్రి వేళల్లో ఉండడం లేదన్న పిర్యాదులు, ఫోన్లు వస్తున్నాయని అన్నారు. మూడు షిఫ్టులుగా డాక్టర్లు, సిబ్బంది విధులు నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వాసుపత్రి పట్ల ప్రజల్లో పూర్తి నమ్మకం కలిగేలా ఆసుపత్రిలో సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలన్నారు. ఆసుపత్రి ఆవరణను, గదులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అన్ని రకాల పరీక్షలు ఖచ్చితంగా చేయాలన్నారు. ఆశ వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖా పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ సుదర్శన్ రెడ్డి, సృజన, ప్రసన్నకృష్ణ, సీహెచ్ జంగమ్మ, అంబిక, ఫార్మసిస్టు శ్రీనివాస్, స్టాఫ్ నర్సు శ్వేత, రోహిణి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# సిపిఐ శతవార్షికోత్సవ సభను జయప్రదం చేయాలి

...నెల్లికంటి సత్యం

**చండూరు,5నవంబర్,ప్రభాతవార్త:** భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తికోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాటాలు నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు.మంగళవారం చండూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం మాదగోని నరసింహభవన్‌లో నిర్వహించిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నో నిర్భంధాలను అధిగమించి సమ సమాజ స్థాపన కోసం పోరాటాలు నిర్వహించిన ఘనత భారత కమ్యూనిస్టుదేనని గుర్తు చేశారు.శత వార్షికోత్సవాల సందర్భంగా డిసెంబర్ 30 నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్‌జి కాలేజి మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.కేంద్రంలో నరేంద్రమోడి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను నిర్వహించాలని తెలిపారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, పార్టీ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు, బరిగల వెంకటేష్,దోటి వెంకన్న,గంటా రమేష్, బండమీది వెంకన్న, సిహెచ్ ఉషయ్య, ఇరిగి సంజీవ, గడ్డం నవీన్,శివర్ల లింగస్వామి, అందిర్కా పరమేశ,ఇరిగి ప్రవీణ్,గంటా నగేష్,కట్ట వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.






## అనారోగ్యంతో మర్రిగూడ మాజి ఎంపిపి భర్త హరికృష్ణ

.....యశోదలో చికిత్స పొందుతున్న హరికృష్ణ

**మర్రిగూడ,5నవంబర్,ప్రభాతవార్త:** మర్రిగూడ మాజి ఎంపిపి గండికోట రాజమణి భర్త గండికోట హరికృష్ణ అనారోగ్యంతో సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.అక్టోబర్ 26న అనారోగ్యంతో సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చేరి శస్త్ర చికిత్స పొందారని, అనంతరం హరికృష్ణ డాక్టర్ల పర్యవేక్షణలో అక్కడే ఉన్నారని ఆయన సతీమణి, మాజి ఎంపిపి గండికోట రాజమణి తెలిపారు. మంగళవారం ఆమె మర్రిగూడ ప్రభాతవార్తతో చరవాణిలో మాట్లాడారు.హరికృష్ణ గత 10 రోజులుగా అనారోగ్యంతో సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని,గత నెల 26న శస్త్ర చికిత్స అనంతరం,పరిస్థితి విషమించడంతో మరో శస్త్ర చికిత్సకోసం డాక్టర్లు వేచి ఉండాలని తెలుపడంతో డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నట్లు తెలిపారు.మర్రిగూడ మండలం తమ్మడపల్లి ,తిరుగండ్లపల్లి గ్రామాలకు ఎంపిటిసిగా గెలుపొంది,రెండవ పర్యాయంలో మర్రిగూడ ఎంపిపిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ తరుపున మర్రిగూడ ఎంపిపిగా పని చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని హరికృష్ణ సతీమణి,మాజి ఎంపిపి గండికోట రాజమణి తెలిపారు.



## ఘనంగా నాగుల చవితి వేడుకలు

కార్తీకమాసంలో నాగేంద్రుడి ఆశీస్సులు భక్తులపై ఉంటాయి

ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీపాద శాస్త్రి



**నాగార్జునసాగర్ 05 ప్రభాతవార్త** నాగార్జునసాగర్‌లో నాగుల చవతి పండుగను భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మంగళవారం ఉదయం నుంచి నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ, పైలాన్ కాలనీ, మార్కండేయ ఆలయంలో వెలసిన పుట్ట వద్ద నాగుల చవతి పండుగ సందడి నెలకొంది. తెల్లవారుజామునే పుణ్య స్నానాలు చేసి భక్తులు పుట్టలో పాలు పోసేందుకు బారులు తీరారు. నాగరాధన చేస్తూ భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. పుట్ట వద్ద చిన్న పిల్లలు టపాసులు పేలుస్తూ సందడి చేశారు. పైలాన్ పట్టణంలోని మార్కండేయ ఆలయ అర్చకులు ఉప్పల శ్రీపాద శాస్త్రి భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పుట్టలో పాలు పోసి తమ కుటుంబాలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పైలాన్ హిల్ కాలనీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు పెరటి నాటు కోళ్లను పంపిణీ చేసిన డిపిఎం

*మాడుగులపల్లి 05 ప్రభాతవార్త*



మాడ్గులపల్లి మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఇందిర మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా 26 యూనిట్లు ఒక్కో యూనిట్ 50 చొప్పున 26 మంది మహిళలకు బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ పేరటి, నాటుకోళ్లను డిపిఎం సురేంద్రనాథ్ బెనర్జీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు మహిళ సంఘాల ద్వారా తీసుకుంటున్న రుణాలను సద్వినియోగం చేసుకోని ఆదాయభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుంటూ స్థిరమైన జీవనోపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏపిఎం చంద్రశేఖర్, సిసిలు నాగయ్య, సైదులు, స్వాగత్‌రావు, మండల కంప్యూటర్ ఆపరేటర్ నాగమణి, వివోఏలు ఇందిర, సుజాత, మాధవి, కవిత, జానమ్మ, వివిధ మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న వ్యాఖ్యలను ఖండించిన మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి

*మాడుగులపల్లి 05 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు వివాదస్పదంగా మారాయి. బిసి సభకు హాజరైన ఆయన బిసిల సమస్యలపై కాకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చివరి ఓసి ఎమ్మెల్యే మరియు చివరి ఓసి ముఖ్యమంత్రిగా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ వ్యాఖ్యలపై మాడుగులపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి స్పందిస్తూ బిసి సభలో బిసిల హక్కుల కోసం బిసి కమిషన్ ఏర్పాటుకు మరియు బిసి చైర్మెన్ నియామకంపై చర్చించాల్సిన అవసరం ఉంది. కాని బిఎల్ఆర్ మద్దతుతోనే ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్న అలాంటి ప్రతినిధులపై విమర్శలు చేయడం అసంబద్ధం అని అన్నారు. ఇటువంటి పదజాలం ఉపయోగించడం సభకు తగదని ముఖ్యమంత్రి మరియు బిఎల్ఆర్‌పై చేసిన వ్యాఖ్యలు చివరి ఓసి ఎమ్మెల్యే మరియు చివరి ఓసి ముఖ్యమంత్రి అని మాట్లాడడం అసభ్యంగా ఉన్నాయని వేణుగోపాల్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. తిన్నింటి వాసాలు లెక్క కట్టే విధంగా మాట్లాడడం మానుకోవాలని అన్నారు.

## ధాన్యం కాంటాలను వేగవంతంగా చేపట్టాలి : సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి

*చౌటుప్పల్, నవంబర్ 5 ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధన్యంను వెంటనే కొనుగోలు చేసేలా కాంటాలను వేగవంతం చేయాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో తాళ్లసింగారం, పంతంగి, అంకిరెడ్డిగూడెం, గుండ్లబావి, ఎస్.లింగోటం, నేలపట్ల, మందోళ్లగూడెం, చౌటుప్పల్‌లోని వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన మంగళవారం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కాంటాలు జరుగుతున్న తీరును పరిశీలించి వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ముందే వరి దాన్యం 17 లోపు తేమ ఉండేలా తగు చర్యలు తీసుకోవడం వల్ల కాంటాలు వేగవంతంగా జరుగుతాయన్నారు. కేంద్రాల వద్ద గన్నీ బ్యాగుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు తెప్పించుకోవాలని కేంద్రాల నిర్వాహకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిఇఓ వై.రమేష్ తదితరులున్నారు.

## బంగారిగడ్డలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

*చౌటుప్పల్, నవంబర్ 5 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని బంగారిగడ్డ మసీదు ఏరియాలో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, బొబ్బిళ్ల మురళి, ఎండి.హన్నుబాయి, చోటేబాయ్, జమీర్, వహీద్, ఇబ్రహీం, అబ్దుల్లా తదితరులున్నారు.

## ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిని కలిసిన వినయ్ రెడ్డి

*పెద్దవూర, నవంబర్ 5 ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ యువ కిశోరం, నాగార్జుసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిని మంగళవారం గడ్డంపల్లి వినయ్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, పలు సమస్యల గురించి ఎమ్మెల్యేతో చర్చించారు.

# పదిలో వందశాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి

**జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి**

**చిట్యాల రూరల్, నవంబర్ 05, ప్రభాతవార్త :** పదిలో విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని నల్లగొండ జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలు, పాఠశాల రికార్డులను పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో చదివించడం, రాయించడం చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు. విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా బోధన చేయాలని, ఉపాధ్యాయులు శ్రద్ధ చూపిస్తేనే మెరికల్లా తయారవుతారన్నారు. ఆయా పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులను పలు సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. వెనకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలన్నారు. సిలబస్ పై పాఠ్యాంశాల వారీగా సంబంధిత ఉపాధ్యాయులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు విద్యార్థుల ఉన్నతికి కృషిచేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు



ప్రతిరోజు డైరీని, పాఠ్య, పీరియడ్ ప్రణాళికలు తప్పనిసరిగా రాయాలని సూచించారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్నం భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనము అందించాలని, విద్యార్థులు భోజనం చేసి సమయంలో రోజుకు ఒక ఉపాధ్యాయుడు పర్యవేక్షించేలా చూడాలని హెచ్ఎంలకు సూచించారు. ఆయన వెంట మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్, హెచ్ఎం జానకి, ఇంచార్జ్ హెచ్ఎం యాదయ్య, ఉపాధ్యాయులు ఆనంద్, చంద్రయ్య, నీరజ, అనీస్ సుల్తానా, నరసింహ తదితరులు పాల్గొన్నారు.




# సరిహద్దులు నిర్ణయించి.. కంచె ఏర్పాటు చేస్తాం



*చిట్యాల రూరల్, నవంబర్ 05, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో శ్రీతిరుమలనాథ స్వామి ఆలయానికి చెందిన భూము లను దేవాదాయ, రెవెన్యూ శాఖ అధికారుల సహకారంతో ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు సోమవారం నల్లగొండలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈనేపథ్యంలో దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ బి. సుమతి, ఈవో అంబటి నాగిరెడ్డిలు మంగళవారం ఆగ్రామస్థులతో కలిసి భూములను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ భూములకు త్వరలోనే సరిహద్దులు నిర్ణయించి, కంచెను ఏర్పాటు చేస్తామని, అను మతులు లేకుండా మట్టి తవ్వకాలతో పాటు ఎలాంటి పనులు చేపట్టరాదని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఎవరైనా ఎలాంటి పనులు చేపట్టిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పొట్లపల్లి చిన్నస్వామి, పొట్లపల్లి నరసింహ గౌడ్, చేకూరి గణేష్, బాలగోని రాజు, ముద్దసాని రమణారెడ్డి, ఏర్పుల రాకేష్, మాచర్ల యాదగిరి, బత్తుల శ్రీరంగం, కురు సత్తయ్య, పున్న విష్ణు, ఏర్పుల దామోదర్, ఏర్పుల గణేష్, బండారు వెంకన్న, గుంటోజు నాగచారి, చిన్న లింగయ్య, కాటం సందీప్, ఏర్పుల తరుణ్, మోర అచ్చయ్య, పబ్బతిరెడ్డి లింగారెడ్డి, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన డిఈఓ

*చిట్యాల, నవంబర్ 5, ప్రభాతవార్త:*



స్థానిక ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను జిల్లి విద్యాధికారి బొల్లారం బిక్షపతి అకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రతి తరగతిలో విద్యార్థులకు విద్యా ప్రమాణం పరీక్షించారు. మధ్యాహ్నా భోజన అమలు తీరును పరిశీలించారు. మండల విద్యాధికారి సైదా నాయక్ జెడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, అంబటి సత్తయ్య ఉపాధ్యాయులు బాదం భిక్షపతి సరిత, సతీష్, పుష్పలత, వెంకటేశ్వర్లు, చైతన్య ఉన్నారు.

# ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

*చిట్యాల, నవంబర్ 5, ప్రభాతవార్త:*



వాన నీటిని పరీక్షించుకోవడం కోసం ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని భూగర్భ జల శాఖ అధికారి రేవతి, జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతిలు అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భూగర్భ నిర్వహణ-వాన నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని నీటిని సంరక్షించుకోవాలని విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాజాతి బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి కుమార్, సహాయ భౌతిక శాస్త్రవేత్త మానస లక్ష్మయ్య, మధుమతి, చిలకరాజు శ్రీనివాస్, పద్మజ, కోణం శ్రీనివాస్, కవిత, సైదులు, ప్రసన్న, శైలజ, తదితరులున్నారు.

# మున్సిపల్ సిబ్బందితో కలిసి చెత్తను తొలగిస్తున్న కౌన్సిలర్

*నకిరేకల్ 05 ప్రభాతవార్త*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల 4వ వార్డు సంతోష్‌నగర్ చర్చి ఏరియాలో డ్రైనేజీ కాలువలో చెత్త చెదారం పేరుకోని పోవడం వల్ల మురుగు నీరు ఇంటి పరిసరాలలో చేరకుండా కాలువలలో పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది సహాయంతో తొలగిస్తున్న తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మరియు నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మోర్సు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బత్తుల వేమారెడ్డి దశదిన కర్మలో పాల్గొన్న దైద రవీందర్

*కేతేపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బత్తుల వేమారెడ్డి దశదిన కర్మలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, ఇనుపాముల గ్రామశాఖ అధ్యక్షులు బత్తుల సంజీవరెడ్డి, రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యూసుఫ్ బాయ్, వంటపాక నక్షత్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం) మండల మహాసభ కరపత్రాలు విడుదల

*చిట్యాల రూరల్, నవంబర్ 05, ప్రభాతవార్త :*



ఈనెల 12న గుండ్రాంపల్లిలో సీపీఐ(ఎం) 8వ చిట్యాల మండల మహాసభను నిర్వహించనున్నట్లు ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు తెలిపారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో అమరజీవి కామ్రేడ్ రాచమళ్ల రామచంద్రం ప్రాంగణంలో కామ్రేడ్స్ పామనగుళ్ల జయమ్మ, ఆవుల జంగమ్మల నగర్ పేరిట నిర్వహించే మండల మహాసభ కరపత్రాలను ఆపార్టీ నాయకులతో కలిసి వారు మంగళవారం విడుదల చేసి మాట్లాడారు. ఈ మహాసభకు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డిలతో పాటు పలువురు నాయకులు హాజరై ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు కత్తుల లింగస్వామి, నెల్లికంటి నర్సింహా, మొహమ్మద్ జహంగీర్, గ్రామశాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, పిన్నింటి నారాయణరెడ్డి, రత్నం యాదయ్య, అరూరి శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఈడి లైట్లు అందజేసిన సంజయ్ దాస్

**చిట్యాల, నవంబర్ 5, ప్రభాతవార్త:** చిట్యాల పట్టణంలోని జాతీయ రహదారికి 21న విద్యుత్ స్తంబాలు వీధి దీపాలు బిజెపి రాష్ట్ర నాయకులు సంజయ్ దాస్ గౌడ్ 12000 ఎల్ఈడి లైట్లు మున్సిపల్ కమీషనర్ వీరేందర్‌కు అందజేశారు. వీటిని అమర్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, గుండాల నరేష్ గౌడ్, దేవేందర్, లింగస్వామి తదితరులు ఉన్నారు.






# ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

-68 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి 17లక్షల చెక్కులు పంపిణీ

-దేరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**పెద్దఅడిశర్లపల్లి,(దేవరకొండ)నవంబర్05ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు,మంగళవారం నాడు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 68 లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం క్రింద 17లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదగా బాధిత కుటంబాలకు అందజేయడం జరిగింది,అదేవిధంగా ఉమ్మడి పిఏపల్లి మండలంలోని గోలి సైదమ్మ,సింగరాజుపల్లి గ్రామానికి కొమిరె సైదులుకు కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు వీరబోయిన అద్వర్యంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ చేతుల మీదగా అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణపాయ స్దితిలో ఉన ్న నిరుపేదల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహయనిధి ద్వారా చికిత్సకు నిమిత్తం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందన్ని అన్నారు,అనారోగ్యంతో బాధపడుతన్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం



అందిస్తామని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలోమున్సిపాల్ ఛైర్మన్ అల్లంపల్లి నర్సిం హ్మా,మాజీ జడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్‌గౌడ్,మాజీ ఎంపీపీ జానియాదవ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్‌గౌడ్,మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ శిరందాస్ కృష్ణయ్య,మార్కెట్ కమిటి డైరెక్టర్ భూతం సైదులు,మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ సూరబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రా ంసింగ్ నాయక్,కిన్నెర హరికృష్ణ,కొమిరె సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన పత్తి రైతులు...

-తేమ శాతం కారణంగా సీసీఐ నిర్వహకులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు

-బినామీ రైతుల పేరిట సీసీఐ కేంద్రాల్లో దళారుల దందా

-దళారులతో సీసీఐ నిర్వాహకులు కుమ్మక్కవుతున్నారని రైతులు ఆందోళనలు

-మాకు న్యాయం కావాలని కోదాడ-జడ్చర్ల హైవే రహదారిపైన రైతులు దర్నా



**పెద్దఅడిశర్లపల్లి,నవంబర్05ప్రభాతవార్త:** ఇటివల కురిసిన వర్షాల కారణాంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో 8-12 తేమశాతం రాక, అరకాలం కష్టించి రైతులు సాగుచేసి చేతికి వచ్చిన పంటను అమ్మకోవడాన్నికి సీసీఐ కేంద్రాలలోని నిర్వాహకులు రైతులను చాల ఇబ్బందులకు గురిచేస్తున్నారని పత్తి రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేపట్టిన సంఘటన



మండలంలోని కోదాడ-జడ్చర్ల హైవే ప్రధాన రహదారిపై నీలంనగర్ వద్ద ఉన్న సాంభశివ పత్తి మిల్లు ముందు మంగళవారం నాడు పత్తి రైతులు దర్నా నిర్వహించారు, సీసీఐ నిర్వహకులు దళారులతో కుమ్మకై బినామీ రైతుల పేరిట తీసుక వచ్చిన పత్తిన్ని ప్రభుత్వం నిర్ధేశించిన తేమ శాతం 8-12 శాతం లేకున్న వారి వద్ద పత్తిన్ని విక్రయిస్తున్నట్లు రైతులు అందోళనలు వ్యక్తం చేస్తున్నారు,తేమశాతం రా క రోజుల తరబడి సీసీఐ కేంద్రాల వద్ద సరైన మౌళిక సౌకర్యాలు లేక రైతులు చాల ఇబ్బందులు పడుతునా న్నమని, రోజుల తరబడి దిగుబడి కాకపోవడంతో కిరాయికి వచ్చిన ట్రాక్టర్లు చార్జీలు ఎక్కువ అవుతున్నాయని రైతులు తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు, సుమారుగా ఆరగంట పాటు రైతులు హైవేపైన ఆందోళనలు చేయడంతో భారీగా వాహనాలు నిల్చిపోవడంతో వెంటనే గుడిపల్లి పోలీసులు సంఘటన స్థలాన్నికి చేరుకొన్ని సీసీఐ నిర్వాహకులతో రైతులతో మాట్లాడి ట్రాఫిక్ సమస్య లేకుండా క్లీయర్ చేయడం జరిగింది, ఇప్పటికైన ఉన్నాతాధికారులు సీసీఐ కేంద్రాన్ని సందర్శించి రైతులను ఇబ్బందులు పెడుతున్న సీసీఐ నిర్వాహకులపై చర్యలు తీసుకొన్ని పత్తి రైతులను ఆదుకోవాలని అధికారులను రైతులు చేతులు జోడించి వేడుకుంటున్నారు.

# ఎలా ఉన్నా కొనుగోలు చేయాలి - తుమ్మల

నార్కట్‌పల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా దళారుల బారిన పడకుండా రైతులు పండించిన వరి, పత్తి తేమ తో సంబంధం లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర ప్రకటించి రైతుల ఖాతాలలో జమ చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం ఆ పార్టీ నాయకులు చింతపల్లి బయ్యన్న అధ్యక్షతన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల కమిటి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పత్తి రంగు మారిందని, రైతులను మోసం చేస్తూ దళారులు ఊర్ల మీద ఎగబడి డిజిటల్ కాంటాలు పెట్టి తూకాలలో మోసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కష్టపడి పండించిన పంటకు లాభాలు కాదుకదా కనీసం గిట్టుబాటు ధర కూడా రాక రైతులు అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రంగు మారిన పత్తిని వెంటనే కొనగోలు చేసి మద్దతు ధరను ప్రకటించి రైతులను ఆదుకోవాలని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం మహాసభలకు ఏర్పాట్లు చేసుకోవాలని పిలుపునిచ్చారు.గత కార్యక్రమాలని సమీక్షించుకుని భవిష్యత్ కార్యక్రమాలకు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.గత



ప్రభుత్వం తో పోల్చుకుంటే ఈ ప్రభుత్వం హయాంలో మహిళలపై దౌర్జన్యాలు పెరిగాయని, వీటిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందాల ప్రమీలా అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటి సభ్యులు కల్లూరి యాదగిరి, జాల యాదయ్య, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, నన్నేసాబ్, కల్లూరి కంఠం, యాదగిరి రెడ్డి, సోమనబ ోయిన సైదులు, మంద గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుల పరామర్శ

చిట్యాల, నవంబర్ 5, ప్రభాతవార్త:

పట్టణానికి చెందిన లారీ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షుడు ఎండి అబ్బాస్ అనారోగ్యంతో మృతి చెందారు. అతని కుటుంబాన్ని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్యలు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అబ్బాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# రిజిస్ట్రార్ గా పూర్తి స్థాయి బాధ్యతలు

నార్కట్‌పల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త



వ ం వ్ శ తా్మ గా ం ది. విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ విభాగం అధ్యాపకులు ఆచార్య రవికి యునివర్సిటి రిజిస్ట్రార్‌గా పూర్తి స్థాయి బాధ్యత లను అప్పగిస్తూ నియామక ఉత్తర్వులను జారీ చేశారు విసి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్. మంగళవారం ఈ మేరకు నియామక ఉత్తర్వులను అందించి అభిన ందనలు తెలిపారు.వచ్చిన ప్రతి అవకాశాన్ని బాధ్యతగా స్వీకరించి అంకితభావంతో పనిచేసి యునివర్సిటీ అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఆది నుండి విధానపరమైన నిర్ణయాల్లో కీలకంగా వ్యవహరిస్తూ విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న తమ సహాధ్యాపకుడి సేవలను గుర్తించి పూర్తిస్థాయి రిజిస్ట్రార్‌గా నియమించడం పట్ల కళాశాలల ప్రిన్సిపాళ్ళు ప్రేమ్ సాగర్, అరుణప్రియ, మారం వెంకటరమణారెడ్డి, సుధారాణి, కొప్పుల అంజిరెడ్డి, ఉపేందర్ రెడ్డి,మిర్యాల రమేష్, దోమల రమేష్ తదితర అధ్యాపకులు అధికారులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేసి ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చర్యలు

నార్కట్‌పల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త



మండలంలోని అన్ని విల్లులు ట్యాగ్ అవుతున్నాయని, ఎన్ని లారీలు వచ్చినా ఇబ్బంది లేదని, రైతులు ఎవరూ ఆందోళణ చెందనక్కరలేదని గ్రామీణాభివృద్ధి మరియు పంచాయితీ రాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్ అన్నారు.మంగళవారం మండలంలోని నెమ్మాని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించిధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం తరలించడానికి నిల్వ ఉంచడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, ఎంత ధాన్యం వచ్చినా కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని రైతులు ఆందోళణ చెందనక్కరలేదని ఆమె అన్నారు.ఆమమె వెంట పిడి శేఖర్ రెడ్డి, తహశిల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఎంపిడిఓ, డిపిఎం, ఎపిఎం, సిసిఎస్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# కృష్ణయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు



**నార్కట్‌పల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త** పట్టణ కేంద్రానికి చెందిన మిర్యాల కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ పలువురు నాయకులు నివాళులు అర్పించారు.మండల మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, వేముల నరసింహ, వేముల సత్తయ్య, లింగాల రాములు, వడ్డెగోని నరసింహ, జాల సైదులు, తెలుసూరి నరసింహ, ఐతరాజు యాదయ్య, సామ కొండల్ రెడ్డి తదితరులు కృష్ణయ్య మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

మఠంపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అన ువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యని



ర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచా ర్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయ ాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నాగారం 05 ప్రభాతవార్త



ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఐలయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని నెంబర్ల నుండి వచ్చే మెసేజ్‌లను లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. ఎవరైనా ఫోన్ చేసి ఓటిపిలు చెప్పమని అడిగితే పూర్తి సమాచారం ఇవ్వాలని అడిగిన తర్వాతే సమాచారం అందించాలని కోరారు. ఆయన వెంట కానిస్టేబుల్స్ రవిందర్, నారాయణరెడ్డి, రమణ తదితరులు ఉన్నారు.

## పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా



### అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత చెక్కు అందజేత

### పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తామని భరోసా

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో పనిచేస్తూ అనారోగ్య కారణంగా మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ రతన్ లాల్ కుటుంబ సభ్యులు అయిన కుమారుడికి రెండు లక్షల రూపాయలు అందజేసి జిల్లా ఎస్పీ పరామర్శించి మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి

### పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి

జిల్లా ఎస్పీ

జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మ్డ్ రిజర్వ్డ్ విభాగంలో పనిచేస్తున్న ఎనిమిది మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో పట్టీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో బాధ్యతగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సంతోష్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, సోమయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి పునర్జీవం పై రైతులతో మాట్లాడే సభాస్థలి పరిశీలన

వలిగొండ,నవంబర్ 5 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈనెల 8న యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని అనంతరం మూసి ప్రక్షాళనలో భాగంగా వలిగొండ మండలం సంగం గ్రామంలో మూసి పునర్జీవం పై రైతులతో మాట్లాడే సభాస్థలిని, పాదయాత్ర చేసే ప్రాంతాన్ని మంగళవారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చావల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల. లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి,భువనగిరి జోన్ డిసిపి రాజేష్ చంద్ర, ఏసీపీ మధుసూదన్ రెడ్డి,సిఐ వెంకటేశ్వర్లు పరిశీలన చేశారు. అనంతరం మండలంలోని నాగారం గ్రామంలో గల ఆసిఫ్ నహర్ కాలువను నాగారం నుండి ఇంద్రపాలనగరం చెరువు వరకు బైకులపై వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంగం గ్రామం వద్దగల భీమ లింగం క త్వ వద్ద మూడు నదుల సంగమం (త్రివేణి సంగమం )భీమ లింగేశ్వరుని వద్ద మూసి ప్రక్షాళనకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం మన ప్రాంత ప్రజల అదృష్టమని ఈ కార్యక్రమానికి మండల ప్రజలు భువనగిరి జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగం గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శివ పార్వతులకు, నాగేంద్రస్వామివారికి వైభవంగా పాలాభిషేకములు

మేళ్లచెరువు నవంబర్ 5 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్ట కామేశ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం కార్తీక మాసోత్స వాలు, నాగుల చవితి కార్యక్రమాల్లో భాగంగా శివ పార్వతులకు, నాగేంద్రస్వామి వారికి, నాగే ంద్రుని పుట్టకు, గణపతిస్వామి, అయ్యప్పస్వామి, సుబ్రహ ్మణ్యస్వామి, కుమారస్వామివార్లకు పాలాభిషేకములు శా స్త్రోక్త ంగా అత్యంత వైభవంగా జరిగాయి, స్థానిక శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి. భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణు గో పాలస్వామి ఆలయంలో, శ్రీవిజయ గణపతి దేవాలయంలో పాలాభిషేకములు, దైవనామ స్మరణ భజనలు, కార్తీక దీప ప్రార్థనలు, ఆకాశ దీపోత్స వములు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో చాగంరెడ్డి శంభిరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి , కొంకపాక రాధా కృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ,



యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెటూ ్లరి వాసుదేవాచార్యులు, జోమ్మల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యా జి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావుభువనగిరి

భువనగిరినవంబర్ 5,ప్రభాత వార్త. .

ఈ నెల 8న తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు ఆదేశించారు.మంగళవారం మిని మీటింగ్ హాల్ లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పోలీస్ , రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభి.వృద్ధి శాఖ, అర్ అండ్ బి , ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఎక్సైజ్ , మత్స్య శాఖ, వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో , డిపిఆర్ఓ,సివిల్ సప్లై , వ్యవసాయ శాఖ, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాలను , సేవలను అందుబాటులో ఉంచాలన్నారు.అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, రోడ్ల మరమ్మత్తుల పనులను అర్.అండ్.బి , అధికారులు , శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ,జిల్లా పంచాయితీ శాఖ ఈ ఏర్పాట్లన్నీ ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సీఈఓ శోభారాణి, భువనగిరి ఎసిపి రవి కిరణ్ రెడ్డి, ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి, యాదాద్రి దేవస్థానం ఎసిపి సైదులు,డిఆర్డిపి నాగిరెడ్డి తో పాటు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక అయిన మాసాయిపేట విద్యార్థిని

యాదగిరిగుట్ట నవంబర్ 5 ప్రభాతవార్త:

68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి నల్లొండ జిల్లా స్థాయిలో ఆలేరు లో జరిగినటువంటి కబడ్డీ పోటీల ఎంపికలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాయిపేటకు చెందిన వల్లపు ఇందు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 7, 8,9 తేదీలలో మాదాపూర్ గ్రామం, తుర్కపల్లి మండలం,యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి 68వ కబడ్డీ పోటీలలో అండర్ 14 బాలికల విభాగంలో ఆమె పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. మల్లికార్జున , వ్యాయామ ఉపాధ్యాయులు టి.చంద్రశేఖర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ఇందును అభినందించారు



# ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలనువిడుదల చేయాలి

## -రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు పగిడి జీడయ్యయాదవ్



*మిర్యాలగూడ, నవంబర్ 5 ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లో జరగనున్న హలో బిసి ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి మిర్యాలగూడ నుండి మంగళవారం భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగాబిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు పగిడి జీడయ్యయాదవ్ మాట్లాడుతూ చట్ట సభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించేంత వరకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు టైగర్ అర్.కృష్ణన్న నేతృత్వంలో అలుపెరగని ఉద్యమ పోరాటం చేస్తామని హెచ్చరించారు. అదే విధంగాఅర్.కృష్ణన్న పోరాట ఫలితంగా హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెంచినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగాపెండింగ్‌లో ఉన్నటువంటి 4వేల కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించి బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే విధంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం అమోదించిపార్లమెంట్‌కు పంపాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. అదే విధంగా కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా బిసిలకు 20వేలకోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని బిసి గురుకులాలకు, బిసి సంక్షేమవసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం నాయకులు దుండిగల వెంకటేశ్వర్లుగౌడ్,బిసి సంక్షేమ సంఘం కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి ఐఅర్ ప్రసన్నగౌడ్, నాగరాజు, శ్రీను, వెంకన్న, రాజేష్, సతీష్, సైదరాజు, నాగయ్య, వెంకటేశ్వర్లు,రాము, జైపాల్, వెంకటేష్‌గౌడ్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం అర్ఎఫ్ చెక్కు అందజేత

*మిర్యాలగూడ, నవంబరన 5 ప్రభాతవార్త*



శాసనమండలి సభ్యులు ఎంసి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు చొరవతో౼మరచర్ల మండలం కొత్తపేటతండా వాసి ధనావత్ నగేష్‌కు మంజూరైన రూ.45వేల చెక్కును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల టిఅర్ఎస్ పార్టీ అధికారప్రతినిధి ధనావత్ ప్రకాష్‌నాయక్, గ్రామపార్టీ అధ్యక్షులు ధనావత్ సైదానాయక్, గ్రామపార్టీ అధ్యక్షులు ధనావత్ సైదానాయక్, పవన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీల అభ్యున్నతి కొరకు కృషి చేస్తా: రాపోలు వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ, నవంబర్ 5 ప్రభాతవార్త*



కులవృత్తిని ప్రోత్సహిస్తూ పద్మశాలీల అభ్యున్నతి కొరకు కృషి చేస్తానని పద్మశాలీల రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాపోలు వెంకటేశ్వర్లు తెలిపారు.ఇటీవల జరిగిన సంఘం ఎన్నికల్లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన రాపోలు వెంకటేశ్వర్లు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మేరకు నియామక ఉత్తర్వులు అందుకున్న అయన స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యత ౼నుసక్ర మంగా నిర్వర్తిస్తూ అందరి సహకారంతో సంఘ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాప౼లు వీరమోహన్‌తోపాటు వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అయనను పలువురు అభినందించారు.

## కాంగ్రెస్ నాయకులు మౌన ప్రదర్శన

*మిర్యాలగూడ, నవంబర్ 5 ప్రభాతవార్త*




సిఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రులు స్థానిక ప్రజాప్రతినిధుల పట్ల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారంకాంగ్రెస్ పార్టీకి చెందిన బిసి నాయకులు కార్యకర్తలు నోటికి నల్లరిబ్బన్లు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం పట్టణ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ బిసి గర్జన సభలో కాంగ్రెస్ ఎమ్మెల్సీగా కొనసాగుతున్న మల్లన్న, సిఎం, మంత్రులు, ఎమ్మెల్యేలపైఅనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. తక్షణమే పార్టీ అధిష్టానం స్పందించి మల్లన్నపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వేగంగా కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలింపు

*రాజపేట, నవంబర్ 5 ప్రభాతవార్త :*



రాజాపేట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైతుల విక్రయించిన ధాన్యాన్ని ప్రత్యేక వాహనాలలో వేగంగా తరలిస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్ల పర్యవేక్షణలో ఇబ్బందులు లేకుండా జరుగుతున్నాయని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షులు ఇంజ నరేష్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొన్ని పార్టీలు సోషల్ మీడియాలో కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన చెప్పారు.

## వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారిపై కొందరు కుట్రలు చేస్తున్నారు

### -టి. ఎఫ్. టి విధానం కొనసాగించాలంటూ కుర్రారం కల్లుగీత కార్మికుల వినతి

*రాజాపేట, నవంబర్ 5 ప్రభాతవార్త :*




కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న కల్లుగీత కార్మికులపై కొందరు గౌడ కులస్తులు లేనిపోని పెత్తనం చెలాయించేందుకు ప్రయత్నం చేస్తూ సొసైటీ చేయ౼లని కుట్రలు పండు తున్నారని టి. ఎఫ్. టి. విధా నమే కొన సాగించాలని కోరుతూ రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన గీత కార్మికులు మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ శబ్దం సైదులుకు లిఖితపూర్వకంగా వినతి పత్రం అందజేశారు. గీత వృత్తిపై ఆధారపడకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ, స్థానికంగా లేనివారు, ఇతర వ్యాపారంలో ఉన్న గౌడ కులస్తులు, టిఎఫ్‌టి లేనివారు వృత్తిపై జీవించే కుటుంబాల ను ఇబ్బందులు పెట్టే కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నుండి టీఎస్పీ పొందుతున్న గీత కార్మికులు పెన్షన్ కూడా లబ్ధి పొందుతున్నారని, తాము టిఎఫ్టి విధానంలోనే కొనసాగుతామని దరఖాస్తులో పేర్కొన్నారు. ఏ విషయంపై స్పందించిన ఈఎస్ సైదులు పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో కృతజ్ఞతలు చెబుతూ ఎక్సైజ్ సూపర్డెంట్ షేగం సైదులకు శాలువాతో సత్కరించారు. ఇట్టి దరఖాస్తు అంతకుముందు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాండవుల ప్రభాకర్, బసవరాజ్, సుమన్, పోశెట్టి, సురేష్, బాలయ్య, స్వామి, దశరథ, రవీందర్, సోమలింగం, లక్ష్మణ్, శ్రీనివాసులు, వెంకటేశం యాదగిరి, దశరథ, రమేష్, స్వామి,బాలయ్య, లక్ష్మినారాయణ, బసవయ్య తదితరులున్నారు.




## ఎస్సీ వర్గీకరణను ఒప్పుకోం

### - మాల మహానాడు నియోజకవర్గ నాయకులు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 5 ప్రభాతవార్త*



దేశంలో ఉన్న మాలలకు అన్యాయం చేసే విధంగా ఏకపక్షంగా ఎస్సీ వర్గీకరణ చేయడాన్ని ఒప్పుకోమని పలువురు మాల మహానాడు నాయకులు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని టౌన్‌హాల్‌లో జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ మాల మహానాడు వ్య వస్థాపక అధ్యక్షులు పివి.రావు చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులరి ్పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాల మధ్యచిచ్చు పె ట్టడానికి ప్రయత్నించవద్దని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని కౌండిన్య ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక మాల మహానాడు నియోజకవర్గ సమావేశాన్ని జయ ప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా ఈ సమావేశంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని 7 మండలాల నూతన కమిటీల ఎన్నిక నిర ్వహించడం జరుగుతుందని తెలిపారు. మాల సోదరులు సెల్ః 9010439879 లేదా 9966147316 నెంబర్లకు కాల్ చేసి ఇత ర వివరాలు తెలుసుకోవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు పోతుల జ్ఞానయ్య, ఇట్టిమళ్ల బెంజిమన్, శ్రీను, గొట్టెముక్కల రాము లు, దాసరి పున్నయ్య, కామళ్ల క్రాంతి, దారా బాబూరావు, పాశం కోటమ ్మ, చప్పిడి సావిత్రి, దాసరి నరేందర్, జట్టి ప్రసాద్, కందుల వెంకటేశ్వర్లు, పాశం నర్సిం హారావు, బొల్లెద్దు అరుణ్, లక్కమల్ల రాము, ఇట్టిమళ్ల వినోద్, కోలపూడి ప్రవీణ్, కామళ్ల రాజు, ఉండేటి బాబు, కిశోర్, ప్రవీణ్, ఎర్రమళ్ల సైదులు, మాద్గుల ధశర ధ, కోలపూడి రవి, తుమ్మకొమ్మ అరుణ్, జోసెఫ్, కార్తీక్, శేఖర్, ప్రసంగి, తులసీరాం, జట్టి వెంకటనర్సు,ముడుసు నాగరాజు, గంపల సురేష్, కంకణాల శ్రావణ్ కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ కమీషనర్‌గా కె.శ్రీనివాసరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 5 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మున్సిపాల్టీ కమీషనర్‌గా తిరిగి కె.శ్రీనివాసరెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా సెలవులో ఉన్న శ్రీనివాసరెడ్డి ఈరోజుమున్సిపల్ కమీషనర్‌గా ఇంఛార్జ్ కమీషనర్‌గా ఉన్న ఎస్‌కె.యాకూబ్ పాషా నుంచి పదవీ బాధ్యతల ఛార్జ్ స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డిని ముని ్సపల్ సిబ్బంది మొక్కను బహుకరించి ఆహ్వానం పలికారు. ఈ కార్య క్రమంలో సిబ్బంది రంగారావు, మస్తాన్, సలీం, వెంకటనర్సమ్మ, చంద్రకళ, కాంట్రాక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన డిఐఈఓ

### విద్యార్థులు చదువుల్లో రాణించాలిఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి జిల్లా ఇంటర్ కళాశాల విద్యాధికారి భాను నాయక్

*01ప్రభాతవార్త, సూర్యాపేట*

ఇంటర్ కళాశాలల విద్యార్థులు చదువులో రాణించాలని, జిల్లా ఇంటర్ కళాశాలల విద్యాధికారి భాను నాయక్ అన్నారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో ప్రేర్ లో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో, ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. కళాశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు స్టడీ ఓవర్లు పెంచాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించాలని, దీనికి



ఉపాధ్యాయులు, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు. విద్యార్థులు 75 హాజరు శాతం ఉండాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదవాలని, చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

*మోతె,5నవంబర్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రాంపురం తండా గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ సంఘమిత్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు కనీస వసతులు కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో త్వరలోనే కాంటాలు ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో సమీక్ష నిర్వహించి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మన్సూర్ అలీ, ఏవో అరుణ, ఏపిఎం వెంకయ్య, సీఈవో అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడు సస్పెండ్

*మోతె,5నవంబర్,ప్రభాతవార్త:*

మద్యం సేవించి పాఠశాలకు హాజరైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు నవిలె ఉపేందర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ విధులనుండి సస్పెండ్ చేసినట్లు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం మోతె మండల పరిధిలో రాంపురం తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం నవిల ఉపేందర్ పాఠశాలకు వెళ్లి మద్యం సేవించి స్పృహలేకుండా పాఠశాల ఆవరణలో నిద్రపోవడంతో గమనించిన గ్రామస్తులు ఉపాధ్యాయుడి ఫోటోలు ,వీడియోలు తీసి సంబందిత జిల్లా ఉన్నతాధికారులకు సోషల్ మీడియాలో సమాచారం అందించారు. దీంతో మండల విద్యాధికారి విచారణ అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ సంబందిత ఉపాధ్యాయుడు నవిలె ఉపేందర్‌ను విధులనుండి సస్పెండ్ చేశారు.

## రాజపేట మండలంలో ఒక అభివృద్ధి పని కూడా జరగలేదు

**- జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్**

*రాజాపేట, నవంబర్ 5 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నప్పటికీ యాదాద్రి భువనగిరి జిల్లాలో, రాజపేట మండలంలో ఏ ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని జిల్లా వ రాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పల య్య గౌడ్ ఆరోపించారు. మంగళవారం ఆయన రాజాపేటలో విలే కరులతో మాట్లాడారు. రఘునా థపురం తో పాటు అదనంగా కొన్ని వ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, రోడ్ల నిర్మాణాలు చేపట్టలే దని, బ్రిడ్జి నిర్మాణాలు చేపడతామని చెప్పి టెండర్లు అయిన పనులు కూడా ప్రారంభించడం లేదని వివరించారు. బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పెద్దలు యాదాద్రి భువనగిరి జిల్లాకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## సభ్యత్వ నమోదు


*మోతె,5నవంబర్,ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంఘ సభ్యత్వ నమోదులో భాగంగా మోతె మండలంలో వివిద పాఠశాలల్లో మంగళవారం సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని టిపిటిఎఫ్ మోతె మండలశాఖ అధ్యక్షులు దామల్ల కోటేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలు సకాలంలో పిఆర్సి నివేదిక తీసుకుని సరైన ఫిట్మెంట్ ఇస్తూ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు సుధాకర్‌రెడ్డి, పి.నర్సయ్య, గోవర్ధన్‌రెడ్డి, ఎల్.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి పూజలు

*త్రిపురారం,5నవంబర్,ప్రభాతవార్త:*



పవిత్ర కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేకతను సంతరించుకునన ఈ మాసంలో మంగళవారం నాగులచవితి వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని కెవికె సమీపంలో కొలువై ఉన్న శ్రీ స్వయంభు రేణుక ఎల్లమ్మతల్లి, నాగదేవత శివలింగాలకు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు తెల్లవారుజామునుండి భారీఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టలో పాలు పోసి నాగదేవత, శివలింగాలను ప్రత్యేకంగా అలంకరించి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు.

# సూర్యాపేట వార్త

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*ప్రభాతవార్త, సూర్యాపే*

నిర్మాణరంగ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం. జిల్లాలో సంవత్సరాలకు తరబడి ఉంటున్న వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లైములను పరిష్కరించడంలో ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్య ధోరణి అనుసరిస్తున్నారని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అనంతల మల్లయ్య ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా లేబర్ కమిషనర్ జగదీష్ కు మంగళవారం కార్మికుల సమస్యల వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోమయ్య గౌడ్ మాట్లాడుతూ తక్షణమే పెండింగ్ క్లైమల సమస్యలను పరిష్కరించాలని వెల్ఫేర్ బోర్డు నిధులు దారి మళ్లించి ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయాన్ని విరమించుకొని ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డ్ ద్వారా నేరుగా సంక్షేమ పథకాలను కార్మికులకు అందించాలని, జిల్లాలో కార్మికుల అడ్డా ప్రాంతాలలో కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని పనుల కోసం అడ్డాల వద్ద ముఖ్యంగా మహిళలు మరుగుదొడ్లు లేక అనారోగ్యం పాలవుతున్నారని తక్షణమే అడ్డాలలో ప్రభుత్వం షెడ్లు మంచినీరు మరుగుదొడ్లు మోలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరిమల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు మల్లెపాక నగేష్ ఒగ్గు సైదులు మే డే ప్రభాకర్ మైసూర్ ఆలీ సోమయ్య అబ్బాస్ లింగయ్య మల్లయ్య ఉపేందర్ గోపి కృష్ణ పాల్గొన్నారు.

## జాతీయ నాయకుల విగ్రహాలకు రక్షణ కల్పించాలి

*ప్రభాతవార్త, సూర్యాపేట*

దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన జాతీయ నాయకుల విగ్రహాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం రాత్రి హైదరాబాదులోని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ అంబీర్ చెరువు వద్ద నెలకొల్పిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రతిరోజు ఆకతాయిలు మందు తాగుతూ మహాత్మా గాంధీని అవమాన పరుస్తున్నారని స్థానికులు తెలుపుతున్న అక్కడి అధికారులు రక్షణ చర్యలు తీసుకోక నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ఒకవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నాయకుల స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలని ఆకాశమంత ఎత్తుకు విగ్రహాలు నెలకొల్పుతుండగా ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మూసి నదిని పక్షాన చేసి ప్రపంచంలోనే ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించిన శుభ సందర్భంలో ఇలాంటి సంఘటన జరగడం జాతికే అవమానం అన్నారు. ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని జాతీయ నాయకుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కొండ శ్రీనివాసరావు, నవిలిపురి నరేందర్, బచ్చు శ్రీనివాస్, వాసా చంద్రశేఖర్, సాతునూరి బిక్షం, కోటగిరి శ్రీనివాస్, ఉప్పలంచు కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## ఎంజెఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఒగ్గు విశాఖ

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 5 ప్రభాతవార్త*



మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియోజకవర్గంలోని గరిడేపల్లి మండలం సర్వారంకు చెందిన జర్నలిస్ట్ ఒగ్గు విశాఖను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షు లు గాదె రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్, ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖలు మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఎబిసిడి వర్గీకరణ అనుకూలతీర్పు వచ్చిన తర్వాత స్పందించిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం జరిగే పోరులో మాదిగ జర్నలిస్ట్ ఫోరం ముందుండి పోరాడుతుందని వారు తెలిపారు.

# రైతులకు కొనుగోలు పత్రాలు తప్పకుండా ఇవ్వాలి

**-మండల వ్యవసాయ అధికారిణి పద్మజ**

*రాజాపేట, నవంబర్ 5 (ప్రభాతవార్త) :*



కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు తప్పకుండా కొనుగోలు పత్రాలను అందజేయాలని రాజపేట మండల వ్యవసాయ అధికారిణి పద్మజా తెలిపారు. రాజపేట మండలంలోని బొందుగుల, రాజపేట గ్రామ పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె తహసిల్దార్ దామోదర్ ఇతర బృందంతో కలిసి సోమవారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించారు. తేమశాతం నిర్ధారించే మిషన్ పరిశీలించి తగు సూచనలు అందజేశారు. ధాన్యం తూకం చేసే మిషన్ సరిగా ఉందో లేదో ఆమె చెక్ చేశారు. ట్రక్ షీట్ తప్పకుండా ఇవ్వాలని, అందులో వివరాలు పూర్తిగా చేర్చాలని, బస్తా కి. 40. 600 గ్రా. ఉండాలని, బొందుగులలో తాలు వేరు చేసే అవసరమైన విన్నోవింగ్ ఫాన్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. అవసరమైన గన్ని సంచులు,సుతిలి ఇతర వస్తువులు తప్పకుండా ఉండేట్లుగా చూసుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఏవో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలలో రైతులు శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు ధర పొందాలని ఇతరులకు దళారీలకు ధాన్యం విక్రయించవద్దని, మోసపోవద్దని ఏవో పద్మజ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్, నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి, ఏఈఓలు, ఇతర సిబ్బంది ఉన్నారు.

## సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి

*అడ్డగూడూరు, (ప్రభాతవార్త):*




భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) వందేళ్ల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని జాతీయ కౌన్సిల్ సభ్యులు, మునుగోడు ఎమ్మెల్యే మాజీ పల్లా వెంకట్ రెడ్డి ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ కేంద్రంలో సీపీఐ మండలకౌన్సిల్ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు.1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో పార్టీ ఆవిర్భవించిందన్నారు. దేశ స్వతంత్ర ఉద్యమం, తెలంగాణ తొలి, మలిదశలో ఉద్యమాల్లో సిపిఐ పార్టీ నాయకులు చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. అడ్డగూడూరు భూస్వాముల గుండెల్లో గుబులు పుట్టించి 600 ఎకరాల భూ పంపిణీలో కీలకపాత్ర పోషించిందన్నారు. కార్మిక, కర్షక హక్కులను కాపాడుతూప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడతామన్నారు. డిసెంబర్ 30న నల్గొండలో జరిగే ఆవిర్భావ సభకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, మండల నాయకులు చెడిపల్లి రవీందర్, చెడే భిక్షం, జిట్టా రాములు, వివిధ గ్రామశాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు


*బీబీనగర్ (ప్రభాతవార్త*



మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు గోలి పింగల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి లు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్ నాయకులు చంద్రయ్య, కొలిచెల్మె మల్లేష్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన,

*భువనగిరి రూరల్ నవంబర్ 5 (ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ భువనగిరిపట్టణ శాఖ, మండల శాఖ అధ్యక్షులు రత్నపురం బలరాం, చిర్రా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఐకెపి సెంటర్లు ప్రారంభించి రైతులు పండించిన పంటను త్వరితగతిన కొనుగోలు చేయాలని అన్నారు. గత నెల రోజులుగా వరి కోతలు కోస్తూ ఐకెపి సెంటర్లలో పోసి రైతులు పడిగాపులు కాస్తున్నారని వర్షానికి తడిసి మొలకెత్తుతున్నాయని, ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా గిట్టుబాటు ధరతో పాటు క్వింటాలుకు 500 బోనస్ వెంటనే రైతులకు అందించాలని డిమాండ్ చేశారు.అనంతరం తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జెన్నెపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి ,నాగు వినోద్,యాట వెంకట్ , మాజీ కౌన్సిలర్ నరాల శ్రీను ,మాటూరి అనిల్ ,మాణిక్యం రెడ్డి ,కాల భైరవ ,ఎంగిలి లక్ష్మణ్ ,క్యాసాని శ్రీనివాస్,కొలిచెలిమి మల్లిఖార్జున్ ,కానుకుంట్ల రమేష్ , మట్టే వేణు గోపాల్ ,బబ్బూరి సురేష్,శ్రీకాంత్,బొజ్జ శివ ప్రసాద్,మల్లారెడ్డి,వల్లపు అశోక్,మాటూరి ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

*గుండాల నవంబర్ 5,(ప్రభాతవార్త)..*

మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు. మంగళవారం మండలంలోనిబూరుజు బావి గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరంలో పాల్గొని ఆయన మాట్లాడారు .సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి అన్నారు, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో సుమారు 150 పశువులకు టీకాలు ,30 పశువులకు చూడి పరీక్షలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాలసంఘం చైర్మెన్ తోటకూరి క్రిష్ణ ,వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్ ,గోపాలమిత్రులు గోవిందు,కృష్ణ ,నరేష్,శేఖర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి వార్త

## రైతులకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

**- బిజెపి మండల శాఖ అధ్యక్షులు దాచేపల్లి రాజు**

*రాజాపేట, నవంబర్ 5 (ప్రభాతవార్త) :*



భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ ఆదేశాల మేరకు కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజాపేట తహసిల్దార్ దామోదర్‌కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు మాట్లాడుతూ రూ. 12 వేలు రైతు కూలీల ఖాతాలో జమచేయాలని, రూ. 2 లక్షల రుణమాఫీ వెంటనే ఎటువంటి షరతులు లేకుండా చేయాలని, రూ.15 వేలు రైతు భరోసా వెంటనే అందించాలని, రూ. 500 వరికి అన్ని పంటలకు వెంటనే బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బూరుగు శేఖర్ రెడ్డి, ఎర్ర గోకుల వినోద్, శ్రీనివాస్ నాయక్, దాచేపల్లి శ్రీనివాస్, మార్కశివ, కొత్తపల్లి ప్రసాద్, బండి సిద్దులు, శ్రీధర్, పుప్పాల నరేష్, ఐరేని శ్రీధర్, రేగొండ మాధవులు, కృష్ణ, వెంకటేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్ల సమస్యలు పరిష్కరించాలి

**- రాజపేట మండల అధ్యక్షులు బిర్రు శ్రీనివాసులు**

*రాజాపేట, నవంబర్ 5 (ప్రభాతవార్త) :*




ఫోటో వీడియో గ్రాఫర్ల ఐక్యత, సహకారంలో జిల్లా అసోసియేషన్ కృషి వెలకట్టలేనిదని, సమస్యల పరిష్కారంలో కూడా, ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలకు పూర్తిస్థాయిలో కృషి చేయాలని రాజపేట మండల ఫోటో వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులు బీర్రు శ్రీనివాసులు కోరారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫోటో వీడియో గ్రాఫర్ల వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారు కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందుల్లో కోరుకుపోతున్నాయని ప్రభుత్వం తరఫున చేయూతనిచ్చే విధంగా జిల్లా పాలకవర్గం నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలంలోని పలువురు ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలును సజావుగా నిర్వహించాలి

*ఆలేరు నవంబర్ 5 (ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోరును సజావుగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆలేరు తహసిల్దార్ అంజిరెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలోని ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో సమస్త చైర్మన్ వస్పరి స్వామి, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# ఏఎన్ఎంల ప్రధమ మహాసభను జయప్రదం చేయాలి

*గరిడేపల్లినవంబర్ 5 ప్రభాతవార్త*

నెల 17న శంషాబాద్ లో నిర్వహించే సెకండ్ ఏఎన్ఎం ల ప్రధమ మహాసభను జయప్రదం చేయాలని ఏఎన్ఎంల సంఘం మండల అధ్యక్షురాలు కవిత కోరారు. మంగళవారం గరిడేపల్లి ఆరోగ్య కేంద్రంలో ప్రధమ మహాసభ కరపత్రాన్ని ఆమె విడుదల చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెకండ్ ఏఎన్ఎం ను రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు 100 గ్రాస్ శాలరీని అమలు చేయాలని,10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ తో పాటు లైఫ్ ఇన్సూరెన్స్ కూడా ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేశారు. 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం లను ప్రభుత్వం ఇప్పటివరకు రెగ్యులర్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



సెకండ్ ఏఎన్ఎం ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నరసింహ విజయ రాజకుమారి సైదమ్మ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో కలివిడిగా స్నేహభావంగా ఉంటూ సర్వే చేయాలి

## - తహసిల్దార్ జ్యోతి

*మేళ్లచెరువు నవంబర్ 5 ప్రభాతవార్త*

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం జరిగిన మండల స్థాయి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమాచార సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం గురించి జరిగిన శిక్షణ సదస్సులో తహసిల్దార్ పోలేని జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఇంటిలో సర్వే సమాచారాన్ని సేకరించే ఎనుమరేటర్లు ప్రజలతో ఓపికగా కలివిడిగా స్నేహబావంతో క్రమశిక్షణగా వ్యవహరించాలని, 56 ప్రధాన ప్రశ్నలు, 19 అనుబంధ ప్రశ్నలు మొత్తం మీద 75 ప్రశ్న జవాబులను సర్వే ఫారాలలో తప్పులు, పొరపాట్లు లేకుండా నింపాలని, ఫారం నింపిన తర్వాత కుటుంబ యజమానితో సంతకం చేయించాలని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే గురించి సుదీర్ఘంగా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ సదస్సులో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, సూపర్‌వైజర్లు కాకుమాను వెంకటరెడ్డి, మహ్మద్ మోషన్ బా బా, కన్నెకంటి శైలజ, దేవిశెట్టి రమణ,



చింతలచెరువు గోపి, పొనగండ్ల నారపురెడ్డి, హబీబున్నీసా, రామిశెట్టి శ్రీనివాస్, చలికంటి నరేష్, హసావత్ సుశీలతోపాటు 96 మంది ఎన్యుమరేటర్లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటి సమగ్ర సర్వేను సమగ్రంగా నిర్వహించాలి

## - తహసిల్దార్ సురగి సైదులు

*నేరేడుచర్ల నవంబర్ 5 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇంటింటి సమగ్ర సర్వేను సమగ్రంగా, పకడ్బందీగా, తప్పులు లేకుండా చేయాలని నేరేడుచర్ల తహసిల్దార్‌సురగి సైదులు అన్నారు. మంగళవారం స్థానిక రాచకొండ రామనర్సయ్య టౌన్‌హాల్ ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమగ్ర సర్వే ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. మొత్తం 76 అంశాలలో సమగ్ర సర్వే చేపడుతున్నందున ఒక్కొక్క అంశం వివరంగా చదివి ఇంటి యజమాని నుంచి వివరాలు సేకరించి దరఖాస్తులో పూరించాలని కోరారు. మండలంలో మొత్తం 19 గ్రామ పంచాయితీలు ఉండగా 7220 గృహాలు ఉన్నాయని, పూర్తిస్థాయిలో సర్వే చేపట్టడానికి 61 మంది ఎన్యు మరేట్లతోపాటు 7గురు సూపర్‌వైజర్లను నియమించినట్లు తెలిపారు. మున్సిపాల్టీలోని 15 వార్డుల్లో మొత్తం 46 మంది ఎన్యుమరేటర్లను నియమించి ఒక్కొక్కరు 170 కుటుంబ వివరాలు సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధార్‌కార్డు, ఇంటి



పన్ను రసీదు, రేషన్ కార్డు ఉంటే కార్డునెంబర్, పొలం ఉంటే ధరణి పాస్ పుస్తకం దగ్గర పెట్టుకుంటే ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు సులువుగా సర్వే పూర్వతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండివో సోమసుందర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ అశోక్‌రెడ్డి, ఏఎస్ సురేందర్‌రెడ్డి, ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 7 నుంచి చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభం

*నేరేడుచర్ల నవంబర్ 5 ప్రభాతవార్త*

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 7 నుంచి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు సుంకరి క్రాంతికుమార్, శ్రీరావులు తెలిపారు. మంగళవారం నేరేడుచర్ల మండల వనరు లకేంద్రం వద్ద చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్‌ను మండల విద్యాధికారి పి.సత్యనారాయణరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయివరకు చెకుముకి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 7న పాఠశాల స్థాయి, 21న మండలస్థాయి, 28న జిల్లా స్థాయి, డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో ఆదిలాబాద్‌లో రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్,





# ఎన్యుమరేటర్లకు రెండవ దశ శిక్షణ

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 5 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సోషియో ఎకనామిక్ సర్వే -2024 భాగంగా మంగళవారం హుజూర్‌నగర్ టౌన్‌హాల్‌లో సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లకు రెండవ దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సర్వే నిర్వహణ విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఎలాంటి లోటుపాట్లు, తప్పులు లేకుండా సర్వే పూర్తి చేయాలని అన్నారు. శిక్షణలో సర్వే నిర్వహణకు సంబంధించి అన్ని రకాల విషయాలను వివరించడం జరిగిందని వాటిని పాటించి సర్వే నిర్దేశించిన విధంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌వో ఎన్.శ్రీనివాసరెడ్డి, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## సామాజిక సర్వే శిక్షణ కార్యక్రమం

*పాలకవీడు:ప్రభాతవార్త: నవంబర్ 5:*



పాలక వీడు మండల స్థాయి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే శిక్షణ కార్యక్రమం మరియు ఏన్యుమేటర్ లకు కిట్ల పంపిణి కార్యక్రమం మండల రెవెన్యూ అధికారి పోలే. కమలాకర్ గారి ఆధ్వర్యంలో జరిగింది.వారు మాట్లాడుతూ సర్వేలు సమగ్రంగా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చేయాలని, జిల్లా స్థాయిలో మండలాన్ని మొదటి స్థానంలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య, మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా తయారుచేసి ప్రణాళికలను సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ షేక్ యూసుఫ్, కొండా.బాలకృష్ణ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి

*నేరేడుచర్ల నవంబర్ 5 ప్రభాతవార్త*



నాగుల చవితి పండుగను మంగళవారం నేరేడుచర్ల పట్టణం, మండలంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం, పాత నేరేడుచర్లలోని ఆంజనేయస్వామి దేవాలయం, మండలంలోని సోమప్ప దేవాలయం, దిర్శించర్లలోని రామాలయంతోపాటు వివిధ దేవాలయాల్లో ఉన్న పాము పుట్టలలో, వివిధ ప్రాంతాల్లో ఉన్న పాము పుట్టలలో మహిళలు నాగుపాము ప్రతిమ, పసుపు, కుంకుమ, కోడిగుడ్డు, ఆవుపాలు తదితరాలతో పూజలు చేశారు. నాగుల చవితి సందర్భంగా మహిళలు పాము పుట్టలకు పూజలు చేసి సమీపంలోని దేవాలయాలను దర్శించుకోవడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆయా ఆలయ కమిటీలు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## నేరేడుచర్ల మండల పశు వైద్యాధికారిగా నరేష్

*నేరేడుచర్ల నవంబర్ ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండల పశు వైద్యాధికారిగా జంపాల నరేష్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన వైద్యాధికారి రవినాయక్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో పశువైద్యశాఖలో ప్రభుత్వ నియామకాల్లో నూతనంగా ఉద్యోగం సాధించిన నరేష్ నేరేడుచర్ల మండల పశువైద్యాధికారిగా నియమితులైనారు.



## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

*తిరుమలగిరి 05 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల కేంద్రంలోని తొండ గ్రామ ఉన్నత పాఠశాలలో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు హంస ఫౌండేషన్ చైర్మెన్ చెరుకు లక్ష్మి సుధాకర్ మనవరాలైన సిన్నైనా పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు బ్యాగులు, జామెట్రి బాక్సులను పంపిణీ చేశారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రదానోపాధ్యాయులు వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద విద్యార్థులకు బ్యాగులను అందించడం అభినందనీయమని హంస ఫౌండేషన్ సేవలు మరువలేనివని ఎల్లప్పుడు పేద వారి గురించి ఆలోచన చేయడం హంస ఫౌండేషన్ వారి వద్ద సుగుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో తొండ గ్రామ అభ్యుదయ కమిటీ సభ్యులు ఒడపల్లి వెంకన్న, నీరటి ప్రవీణ్, మార్పు సొసైటీ అధ్యక్షులు పోరేళ్ల విప్లవకుమార్, తెలంగాణ యువజన



సంఘం నాయకులు కారుపోతుల రాజ్‌కుమార్ (సర్దార్ రాజన్న), ఉపాధ్యాయులు గుగులోత్ వీరన్న, ధరావత్ వెంకటి, బెదరకోట రాజు, బొల్ల రఘుపతి, పగిల్ల సైదులు, పిఈటి పోరేల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కులగణనలో బలిజలకు ప్రాధాన్యత ఇవ్వాలి

*తిరుమలగిరి 05 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి కుల గణన సర్వే శ్రీకారానికి చుట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు. రాష్ట్రంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజలకు రకరకాల పేర్లు కలిగి ఉన్నాయని కులానికి లింగాయత్, లింగ బలిజ, బలిజ, ఇంకా రకరకాల పేర్లు కలిగి ఉన్నాయి. దీనివల్ల రాష్ట్రంలో బలిజలు ఆర్థికంగా సామాజికంగా విద్య, ఉపాధి రంగాల్లో మరియు రాజకీయంగా నష్టపోతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం మన కులాన్ని గుర్తించిన వీరశైవ లింగాయత్, లింగ బలిజగా నమోదు చేయాలని జిల్లాలో ఉన్న వీరశైవ లింగాయత్ లింగ బలిజలకు అవగాహన చేసి తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక వీరశైవులు తమ కులాన్ని వీరశైవ లింగాయత్ లింగ బలిజగా నమోదు చేయాలని వారు కోరారు. ఎన్ని సంఘాలు ఉన్నా అన్ని సంఘాలు ఏకతాటికి వచ్చిన మన కులం పేరుని వీరశైవ లింగాయత్, లింగ బలిజలుగా నమోదు చేయాలని సూచించారు. ఈ విషయాన్ని గ్రామ గ్రామాల్లో ప్రతి ఒక వీరశైవులు తమ వంతు బాధ్యతగా అందరికి తెలియజేయాలని కోరుతున్నారు. ఈ



సమావేశానికి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆరాని సోమరాజు, ప్రధాన కార్యదర్శి సుంకరి ప్రసాద్, తిరుమలగిరి మండల అధ్యక్షులు స్వాతి సోమేశ్వర్, ఉపాధ్యక్షులు సిరిగిరి సోమరాజు, కార్యదర్శులు సిరిగిరి ఉపేందర్, స్వాతి రవి, సిరిగిరి కోటిలింగం, స్వాతి వినయ్, నాగరాజు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహా కవి దాశరథికి ఘనంగా నివాళి

*తుంగతుర్తి 05 ప్రభాతవార్త*

నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గలమెత్తి తెలంగాణ అస్తిత్వాన్ని ఎలుగెత్తి చాటిన మహా కవి దాశరథి కృష్ణమాచార్యులు అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మహా కవి దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు మహా కవి దాశరథి అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ



రాష్ట్ర సాధన అవసరాన్ని ప్రజల్లో రెకెత్తించిన స్ఫూర్తి దాత దాశరథి త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేసి వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గునిగంటి సంతోష్, గుండగాని దుర్గయ్య, గోపగాని శ్రీనివాస్, ఉప్పుల నాగమల్లు, బొంకూరి మల్లేష్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా బుర్ర శ్రీనివాస్

*తుంగతుర్తి 05 ప్రభాతవార్త*

సిపిఎం తుంగతుర్తి మండల కార్యదర్శిగా బుర్ర శ్రీనివాస్ ఏకగ్రీవ ంగా ఎన్నికయ్యారు. మంగళవ ారం సిపిఎం పార్టీ మండల మహాసభలో నూతన కమిటీని సిపిఎం పార్టీ కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ప్రకటి ంచారు. ఈ సందర్భంగా నూతన ంగా ఎన్నికైన బుర్ర శ్రీనివాస్ మాట్లా డుతూ ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడు తానని తన ఎన్నికకు సహకరించిన సిపిఎం పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, చెరుకు యాకలక్ష్మి, పులుసు సత్యం, కందాల శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాజపేట మండల స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీలు

### -సమయపాలన పాటించాలని ఆదేశాలు

### -ఎంఈఓ చందా రమేష్ పనితీరుపై సంతృప్తి

*రాజాపేట, నవంబర్ 5 ప్రభాతవార్త*

రాజపేట మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ మంగళవారం వివిధ శాఖలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఈజీఎస్ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించేవారు పకడ్బందీగా సర్వే చేయాలని తెలిపారు. పాముకుంట ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, స్కూల్ టాయిలెట్స్ నిర్వహణ పరిశీలించినారు. పాఠశాల పనితీరు ఎంఈఓ చందా రమేష్ విధి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రేణిగుంట, రఘునాథపురం, బేగంపేట గ్రామాలలోని పిపిసి సెంటర్లను తనిఖీ చేసారు. ప్రత్యేక అధికారి వెంట తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో నాగవేణి, ఎంఈఓ చందా రమేష్, ఎం పి ఓ కిషన్ తదితరులున్నారు.






## ఫోటోగ్రాఫర్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వంగూరి యాదగిరి

*తిరుమలగిరి 05 ప్రభాతవార్త*



ఫోటోగ్రాఫర్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అసోషియేషన్ ఉపాధ్యక్షులుగా వంగూరి యాదగిరిని ఏకగ్రీవంగా రాష్ట్ర కమిటీ నియ మించింది. వంగూరి యాదగిరిని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల తిరువ ంలగిరి మండల ఫోటోగ్రాఫర్ యూనియన్ జిల్లా నాయకులు సురుగురు శ్రీనివాస్, కృష్ణనాయక్, సుధీర్, భాస్కర్, గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు. ఈయనను నియమించినందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. వంగూరి యాదగిరి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫోటోగ్రాఫర్ సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కారం కొరకు వారి వెన్నంటే ఉంటానని ఆయన తెలిపారు. నాపై నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర కమిటీకి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నాగుల చవితి ప్రత్యేక పూజలు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 5 ప్రభాతవార్త*



పవిత్ర కార్తీక మాసంలో నిర్వహించే నాగుల చవితి పండుగ సందర్భంగా మంగళవారం భక్తులు పట్టణ పరిధిలో గల శివాలయం, నాగేంద్రస్వామి ఆలయాల్లో ఉన్న నాగమయ్య స్వామి పుట్టలలో నాగదేవతకు పాలు, గ్రుడ్లు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పుట్ట వద్ద దీపాలు వెలిగించి తాము కోరుకున్న కోర్కెలు తీర్చాలని పెద్ద సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొని వేడుకున్నారు. శివాలయంలో అర్చకులు రెంటాల రవిశర్మ, దేవులపల్లి సుబ్రహ్మణ్యశర్మల ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా పరమ శివునికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన పూజలు, నాగేంద్రస్వామికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ గుజ్జుల కొండారెడ్డి, మహిళ భక్తులు పలువురు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో క్షేత్ర పాలకునికి ప్రత్యేక పూజలు

*రాజాపేట, నవంబర్ 5 ప్రభాతవార్త :*



రాజాపేట మండలం రఘున ాథపురం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి పాదాల చెంత నుండి అతి చెరువులోనున్న రఘు నాథ పురం గ్రామంలో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం మంగళవారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరిం చుకుని ఆలయ క్షేత్ర పాలకుడైన శ్రీ అభయ ాంజనేయ స్వామి వారికి మంగళవారం విశేషమైన రోజు సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ అభయాంజనేయ స్వామి వారికి పంచామృతాలతో సుగంధ ద్రవ్యాలతో పంచ సూక్తాలు, మన్య సూక్త పఠనాలతో, శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో ప్రత్యేక అభిషేకాలు ఆలయ అర్చకులు శ్రీ సౌమిత్రి రఘునాథ చార్యులు ఘనంగా నిర్వహించారు.

# చిట్యాల రూరల్ 5 ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం





నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల రూరల్, నవంబర్ 05, ప్రభాతవార్త :**వానకాలం వడ్ల కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ధ్వజమెత్తారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆపార్టీ నాయకులతో కలిసి మంగళవారం సందర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి తడిసిపోయి మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి 33రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క గింజ కూడా ప్రభుత్వం కొనలేదని చెప్పడంతో రైతులతో కలిసి కొనుగోలు కేంద్రంలో బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా నల్లగొండ జిల్లా కలెక్టర్, జిల్లా పౌర సరఫరాల అధికారితో చరవాణిలో మాట్లాడి సమస్యను వివరించగా వెంటనే కొనుగోలు చేస్తామని చెప్పడంతో ధర్నా విరమించారు. ఈసందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేరుకే వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఎక్కడా రైతుల నుంచి గింజ ధాన్యం కొనుగోలు చేయలేదని మండిపడ్డారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల హామీల్లో భాగంగా అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని బోగస్ హామీ ఇచ్చి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తక్కువ ధరకు మిల్లర్లకు అమ్ముకుని నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్రంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి సరిపడా గన్ని బ్యాగులను సరఫరా చేయాలని, మిల్లర్లు, అధికారులతో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పెద్దబోయిన సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచ్ మర్రి జలెందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పొట్లపల్లి చిన్నస్వామి, నాయకులు ముద్దసాని రమణారెడ్డి, బాలగోని బాలరాజు,ఆవుల జానయ్య, యాకారి నరేందర్, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

*మఠంపల్లి, నవంబర్ 05 ప్రభాతవార్త:*



మండల వ్యాప్తంగా నాగుల చవితి వేడుకలను భక్తులు మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు మండలంలోని బక్క మంతుల గూడెం పెదవీడు చౌటపల్లి మఠంపల్లి మండల కేంద్రంలోని కనకదుర్గ దేవాలయంలో మహిళలు ఉదయాన్నే పుట్టలకు పూజలు నిర్వహించి పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు బక్కవంతుల గూడెం నాగులయ్య ఆలయంలో వందలాదిగా భక్తులు పూజలు నిర్వహించారు ప్రతి సంవత్సరం ఇక్కడ నాగుల చవితి వేడుకలను గ్రామస్తులు కన్నుల పండుగ నిర్వహిస్తారు సాయంత్రం గ్రామంలో పండుగ సందర్భంగా రక్త తర్పణం సాంఘిక నాటకం ప్రదర్శించారు బుధవారం కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు కార్తీకమాసం నాగుల చవితి వేడుక లు సందర్భంగా ఆలయాలకు మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకొని ముక్కులు చెల్లించుకున్నారు

## ఆంజనేయ స్వామికి ఘనంగా ఆకు పూజ


*హుజూర్‌నగర్ రూరల్, నవంబర్ 5, ప్రభాతవార్త:*



హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో ని శ్రీ ఆదివరాహలక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలోని క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం ఆకుపూజ ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ ,ఆరాధన , మంగళ శాసనం, క్షేత్రపాలకుడికి పంచామృత అభిషేకము, 108 తమలపాకులతో ఆకుపూజ, గంధ సిందూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల ప్రసాదాలు నివేదించారు .అనంతరం తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు . పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు తిపిరిశెట్టి హరీష్. కోలా కృష్ణ ప్రసాద్, గంధం అంజయ్య, వేముల నరసింహారావు, పెనుబెల్లి హనుమంతరావు, మేరిగ కవిత, ఈవో ఎం. పీ లక్ష్మణ రావు, అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## చేనులోనే పత్తి.. ఏరడానికి దొరకని కూలీలు

*చిట్యాల రూరల్, నవంబర్ 05, ప్రభాతవార్త :*



ఈ ఏడాది పత్తి దిగుబడి బాగా వచ్చిందని సంబరపడాలో, కూలీలు దొరకడం లేదని చింతించాలో తెలియని విచిత్ర పరిస్థితి రైతులకు ఎదురవుతోంది. నల్గొండ జిల్లాలో ఈ ఏడాది పత్తి పంటను భారీఎత్తున సాగుచేశారు. చిట్యాల మండలంలోని గ్రామాల్లో ఎక్కడ చూసినా పత్తి పంట చేనులోనే దర్శనమిస్తోంది. అడపాదడపా కురుస్తున్న వానలకు తడిసి పంట పాడవుతుంటే.. మధ్యాహ్నం ఎండల తీవ్రతకు బరువు కూడా తగ్గిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీలు దొరకక పిట్టంపల్లిలో ఓ రైతు చేనులో ఏరకుండానే వదిలేసిన పత్తి పంటను ఖిప్రభాతవార్తఖి క్లిక్ మనిపించింది. ఇలాంటి పరిస్థితిని పలు గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్నారు.

## జనగామలో కలకలం సృష్టించిన చైన్‌స్నాచింగ్

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘటన
- విద్యార్థి పేరుతో చొరబడిన గుర్తుతెలియని వ్యక్తి

*జనగామ టౌన్, నవంబరు 5 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలో విద్యార్థి పేరుతో ఓ గుర్తు తెలియని దుండగుడు నేరుగా ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాల లైబ్రరీలోకి చొరబడి లైబ్రేరియన్ దివ్యాంగుడైన ఉపేందర్‌పై దాడిచేసి మెడలోని గోల్డ్‌చైన్‌ను ఎత్తుకెళ్లిన ఘటన మంగళవారం నెలకొంది. సంఘటనకు సంబంధించి బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. రెండురోజులుగా రెక్కి నిర్వహించిన ఓ గుర్తుతెలియని వ్యక్తి నేరుగా ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న భూక్య ఉపేందర్‌ను వెంబడించిన సదరు వ్యక్తి లైబ్రేరియన్ తాళం అతడే తీసి గదిలోకి వెళ్లగానే కిటికి తలుపు తీయమని ఉపేందర్‌కు తెలిపి వెనుకనుంచి నెట్టి కిందపడేసి ఉపేందర్ మెడలోని బంగారు గొలుసును పట్టుకొని లాగడంతో బాధితుడు ఉపేందర్ సదరు దుండగుడితో ప్రతిఘటించగా ఉపేందర్‌పై దాడిచేసి మరీ తులంనర బంగారు గొలుసును లొక్కొని ఉడాయించాడు. ఈసంఘటనలో ఉపేందర్ వద్దనున్న సెల్‌ఫోన్ సైతం దూరంగా పడవేయడంతో కొంతసేపటికి తేరుకున్న ఉపేందర్ సెల్‌ఫోన్‌తో కింద ఉన్న కళాశాల సిబ్బందికి తెలియచేయడంతో హుటాహుటిన వారు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈసంఘటనపట్ల కళాశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటనపై కేసు నమోదు చేసి సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దుండగుడిని పట్టుకునేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈసంఘటనలో గాయపడిన దివ్యాంగుడైన భూక్య ఉపేందర్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



*- చైన్‌స్నాచింగ్ పాల్పడిన వ్యక్తి వివరాలు తెలియచేయాలి..:*

జనగా మ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో రికార్డు అసిస్టెంట్‌గా లైబ్రేరియన్‌లో విధులు నిర్వహిస్తున్న దివ్యాంగుడైన భూక్య ఉపేందర్‌పై దాడిచేసి చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తి సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా బైక్‌పై వెనుక కూర్చున్న వ్యక్తి (బ్లాక్ కలర్ షర్ట్ ) ని గుర్తుపట్టిన వారు జనగామ పోలీస్‌స్టేషన్‌కు చెందిన సీఐ 8712685202 నంబర్ లేదా ఎస్ఐ 8712685259 నంబర్లకు సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

## హామీలు అమలుచేయడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

*బచ్చన్నపేట, నవంబరు 5 ప్రభాతవార్త :*



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. మంగళవారం బచ్చన్నపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన రైతుభరోసా ఇంత వరకు వేయలేదన్నారు. రైతులందరికి రుణమాఫీ ఇంతవరకు పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు. మూడు పంటలకు రైతుభరోసా ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఒక్కపంట కూడా ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఏ ఒక్కరూ రోడ్డుమీదికి రాలేదన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో అన్నివర్గాల ప్రజలు రోడ్లెక్కి ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ధాన్యంను వెంట వెంట మిల్లర్లకు తరలించామన్నారు. నేడు ధాన్యం అంతా ప్రైవేటుకు అమ్మేసారని, అంతేగాకుండా బీఆర్ఎస్ హయాంలో ప్రతీ చెరువును గోదావరి జలాలతో నింపగా నేడు చెరువులు ఎండిపోయి ఎక్కిరిస్తున్నాయన్నారు. ముఖ్యంగా రైతుల పంటను కొనుగోలు చేయడంలో సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలు అమలులో సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రకారం అన్నిపథకాలు తూచ తప్పకుండా అమలుచేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ప్రజా రైతు సంక్షేమమం మర్చిన కాంగ్రెస్ ప్రభుత్వంకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ప్రజలు ఏ ప్రభుత్వం ఏ విధంగా చేసిందో గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ పూర్ణచందర్, మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, నాయకులు నరెడ్ల బాల్‌రెడ్డి, పందిపెల్లి సిద్దిరాంరెడ్డి, షబ్బీర్, గంధమల్ల నరేందర్, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి పర్వదినం

-కిటకిటలాడిన ఆలయాలు

*మహబూబాబాద్,నవంబర్5,ప్రభాతవార్త:*

నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మహిళలు పెద్దఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని పలు ఆలయాలు కిటకిటలాడాయి. కార్తీక శుద్ధ చతుర్థి రోజున నాగుల చవితి పర్వదినాన్ని జరుపుకుంటారు. పట్టణంలోని మహిళలు తమ సమీపంలో ఉన్న పుట్టలు, ఆలయాల వద్దకు వెళ్లి క్షీరాభిషేకం చేశారు. పట్టణంలోని క్యాబిన్ ప్రాంతంలో ఉన్న నాగేశ్వరాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించి క్షీరాభిషేకం నిర్వహించారు. పలు ఆలయాల్లో వేదపండితులు, ఆచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# నేటి నుండి నిర్వహించనున్న సమగ్ర కుటుంబ సర్వేకు సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల కుటుంబాల వివరాల సేకరణకు గాను ఎన్యుమరేటర్లను, సూపర్‌వైజర్లను నియమించడమే కాకుండా వారికి శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేశామని ఆమె వెల్లడించారు. జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేకు 3964 ఎన్యుమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేయడం జరిగిందని, 3483 మంది ఎన్యుమరేటర్లను నియమించామని అంతేకాక 349 మందిని రిజర్వులో ఉంచామని మొత్తం 3832 మంది ఎన్యుమరేటర్లు ఈ సర్వేలో పాల్గొననున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు 349 మంది సూపర్‌వైజర్లను రిజర్వులో మరో 37 మందిని మొత్తం 386 మంది సూపర్‌వైజర్లను నియమించామని గడిచిన రెండు రోజుల్లో అన్ని మున్సిపాలిటీలు, మండల



కేంద్రాలలో సూపర్‌వైజర్లకు, ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆమె వెల్లడించారు. సమగ్ర కుటుంబ సర్వేకు ఎన్యుమరేటర్లు ఇండ్లకు వచ్చినప్పుడు జిల్లాలోని ప్రజలందరు పూర్తి సహకారం అందించాలని ఇందుకు ప్రజలు ఇంటి వద్ద అందుబాటులో ఉండి ఎన్యుమరేటర్లకు వివరాలను తెలియజేయాలని కోరారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రశ్నావళి ని రూపొందించడం జరిగిందని వారు అడిగే సమాచారాన్ని ఏలాంటి తప్పులు లేకుండా సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని ఆమె కోరారు. ఎన్యుమరేటర్లు ఇండ్లకు వచ్చినప్పుడు ఇల్లు తాళం ఉన్నట్లయితే మరోసారి ఎన్యుమరేటర్లు తిరిగి ఆ ఇంటిని సందర్శించడం జరుగుతుందని అందువల్ల ప్రజలు ఏలాంటి అపోహ చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కేవలం సమాచార సేకరణకు సంబంధించింది మాత్రమేనని ఏలాంటి జనగణన, కుల గణన కాదని ఆమె స్పష్టం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం తీసుకవచ్చిన నూతన పాలసీకి మిల్లర్ల సహకారం అవసరం

## రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ కార్యదర్శి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్.చౌహాన్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త




మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో మిల్లింగ్ ఇండస్ట్రీ బలపడాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం తీసుకవచ్చిన కొత్త విధానం వల్ల ఇటు రైతులు, అటు ప్రజలు, మిల్లర్లు అందరు సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ వానకాలం సేకరించే ధాన్యం విషయంలో అనేక మార్పులు తీసుకొచ్చిందని సన్న ధాన్యానికి రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని మిల్లింగ్ చార్జీలను నాలుగింతలు పెంచడం జరిగిందని కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీతో సిఎంఆర్ కేటాయించడం జరుగుతుందని పెండింగ్‌లో ఉన్న మిల్లర్ల చార్జీలు, ట్రాన్స్‌పోర్ట్ చార్జీలను సాధ్యమైనంత త్వరగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సన్న ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని రెండు కోట్ల 80 లక్షల మంది రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకు సన్న బియ్యాన్ని ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం అని ఇందుకోసం మిల్లర్లు, అధికారులందరు అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. గత 5 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న 900 కోట్ల రూపాయల ట్రాన్స్‌పోర్టు చార్జీలను కేంద్రం నుంచి తీసుకరావడం జరిగిందని ఇకపై మిల్లర్లకు వచ్చే ప్రతి బెనిఫిట్‌ను సకాలంలో అందిస్తామని ఆయన తెలిపారు. ఖరీఫ్, రబీ సిఎంఆర్‌లో నల్గొండ జిల్లా ముందు ఉందని ఖరీఫ్ 99 శాతం, రబీ 75 శాతం సిఎంఆర్ పూర్తి చేయడం పట్ల ఆయన అభినందించారు. తక్కినది కూడా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఇకపై మిల్లర్లు సిఎంఆర్ చెల్లింపులో డిఫాల్ట్ అన్న పదమే రాకుండా చూసుకోవాలని కోరారు. బ్యాంకు గ్యారంటీ అన్నది కేవలం సిఎంఆర్ వరకు మాత్రమేనని ఏలాంటి బాకీకి సంబంధం లేదని మిల్లర్లు ఎప్పుడు సిఎంఆర్ చెల్లిస్తే అప్పుడు బ్యాంకు గ్యారంటీ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు గ్యారంటీతో పోలిస్తే మిల్లర్లకు వచ్చే లాభం మూడు శాతం ఎక్కువ ఉందని ఆయన చెప్పారు. మిల్లర్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ నోడల్ అధికారి అనిత రామచంద్రన్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణ చేయాలని కోరారు. రైతు ప్రాధాన్యంగా రైతును దృష్టిలో పెట్టుకోని ఇటు మిల్లర్లు, అటు అధికారులు కృషి చేయాలని అన్ని కేంద్రాలలో ట్రాన్స్‌ఫోర్టు ట్రక్స్, తేమ వంటి సమస్యలు లేకుండా పరిష్కరించాలని ధాన్యం సేకరణ దగ్గరుండి పర్యవేక్షించాలని కోరారు. జిల్లా మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ సన్న రకం ధాన్యానికి ఓటిఆర్ నిర్ణయించాలని పెండింగ్‌లో ఉన్న మిల్లింగ్ చార్జీలు వెంటనే విడుదల చేయించాలని పెండింగ్‌లో ఉన్న ఖరీఫ్, రబీ సిఎంఆర్ చెల్లింపుకు వెసులుబాటు కల్పించాలని ఒకటి రెండు టన్నుల చెల్లించాల్సి ఉన్న 33 మిల్లులను డిఫాల్ట్‌లో పెట్టకుండా వారికి కూడా సిఎంఆర్ కేటాయించాలని కోరారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటిఆర్ సాధ్యం కాని పక్షంలో ప్రోత్సాహం ఇవ్వాలని గతంలో పెండింగ్‌లో ఉన్న చార్జీలు అన్నిటిని ఇప్పించాలని ప్రభుత్వం నుండి పూర్తి సహకారాన్ని కోరుతున్నామని ప్రభుత్వ సహకారంతో బాయిల్డ్ రైస్, రా రైస్, సిఎంఆర్ డెలివరీ సకాలంలో చేస్తామని చిన్నచిన్న సమస్యలన్నిటిని పరిష్కరించాలని కోరారు. అనంతరం కమిషనర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో తాలు, తరుగు, తేమ వంటివి నియంత్రించాలని ప్రతి ధాన్యం కేంద్రానికి ధాన్యాన్ని శుభ్రం చేసే యంత్రాలు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా మెకనైజ్డ్ క్లీనర్లు ఏర్పాటు చేయాలని ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే తరలించాలని నిబంధనలకు లోబడి తేమ ఉంటే వెంటనే తరలించాలని సన్న దొడ్డు రకాలను వేరువేరుగా గుర్తించి కొనుగోలు చేయాలని ధాన్యం సేకరణలో ఏలాంటి వ్యతిరేకత లేకుండా చూసుకోవాలని లీగల్ మెట్రాలజీ అధికారులు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి కాంటాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నల్గొండ జిల్లా రైస్ మిల్లర్లు రాష్ట్రానికే ఆదర్శంగా ఉన్నారని అడిగిన వెంటనే ప్రభుత్వం విధించిన షరతులతో బ్యాంకు గ్యారంటీకి అనుమతించడం జరిగిందని తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ 2024-25 వానకాలం ధాన్యం కొనుగోలుపై వివరాలు సమర్పించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, డిఆర్డిఏ నాగిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, ఎల్డిఎం శ్రామిక్, జిల్లా సహకార శాఖ అధికారి పత్యానాయక్, రైస్ మిల్లర్ల ప్రతినిధులు, ఏపిఎంలు, అసిస్టెంట్ రిజిస్టర్‌లు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..

యాదగిరిగుట్ట నవంబర్ 5 ప్రభాతవార్త;

హైదరాబాద్ లోని జూబ్లిహిల్స్ లో గల ముఖ్యమంత్రి స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 8వతేదీన యాదగిరిగుట్ట పర్యటన నేపథ్యంలో పలు విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గనికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, పలు సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లగా ముఖ్యమంత్రి



సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వేంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ ఉన్నారు.

# మేళ్లచెరువులో 18న జరుగు ప్రతిష్ట మహోత్సవంలోభక్తులంతా పాల్గొనాలి

మేళ్లచెరువు నవంబర్ 5 ప్రభాతవార్త



స్థానిక శ్రీమార్కండేయ సహిత భద్రావతి భావన రుషి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు రంగారావు, సాయి కుమార్ మాట్లాడుతూ ఆలయంలో ఈనెల 18న జరుగు ప్రతిష్ట కార్యక్రమాల్లో భక్తులంతా భారీ సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి అమ్మ వారి అనుగ్రహం పొందాలని కోరారు. ప్రతిష్ట మహోత్సవాల కార్యక్రమాల వాల్ పోస్టర్లను, కరపత్రాలను సోమవారం సాయంత్రం కోదాడలో భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమాల్లో కాకునూరు భాస్కర్‌రెడ్డి, శాగంరెడ్డి గోవిందరెడ్డి, ఇరిగెల రామకృష్ణారెడ్డి, రంగారావు, సాయికుమార్, రాజు, నర్సింహారావు, నాగరాజు, మార్కండేయ, వీరమల్లు, కొండలు, మధు, శివ, గణేష్, శ్రీను, అంజి,య లమంద, రమేష్, నరేష్, చందుతోపాటు ఆలయ నిర్మాణ కమిటి సభ్యులంతా పాల్గొన్నారు.

# సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

తిరుమలగిరి 05 ప్రభాతవార్త



వ్యవసాయ మార్కెట్ కమిటీ తిరుమలగిరి పరిధిలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తేమశాతం 8 నుండి 12 శాతం లోపు ఉండే విధంగా చూసుకుంటూ దళారులకు పత్తి అమ్మి నష్టపోకుండా ప్రభుత్వ మద్దతు ధర రూ.7521 పొందాలని అన్నారు. దళారులను ఆశ్రయించడం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని ఎట్టి పరిస్థితుల్లో దళారులను ఆశ్రయించకుండా నేరుగా సిసిఐ కొనుగోలు కేంద్రానికి వచ్చి పత్తిని విక్రయించి ప్రభుత్వం నిర్వహించిన మద్దతు ధర పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు వై.నరేష్, సిసిఐ నిర్వాహకులు తిరుమలగిరి సెంటర్ ఇన్‌చార్జి బైలాల్ గిరీష్, మార్కెట్ కార్యదర్శి డి.శ్రీధర్, మార్కెట్ సిబ్బంది, రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలి

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

మిర్యాలగూడ, నవంబర్ 5 ప్రభాతవార్త

ఈ ఖరీఫ్ సీజనల్‌లో ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) మంగళవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర సివిల్‌సప్లయ్ కమిషనర్ డి.ఐస్ చౌహాన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిలను కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పరిస్థితులను బట్టి కొనుగోలు కేంద్రాలను పెంచాలని, రైతులకు ఎలాంటి ఎలేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మద్దతు ధరతో పాటు గిట్టుబాటు ధర అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

